# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 17 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 105/ పేజీలు : 8 / వెల : రూ.5/-





అమెరికాలో ఉండే భారతీయులకు షాకిచ్చిన ట్రంప్ సర్కార్..!



## చంద్రబాబు బ్రాండ్‌తోనే ఏపీలో పెట్టుబడులు

- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి
- వివిధ సంస్థలు పెట్టుబడి పెట్టేందుకు సీఎం చంద్రబాబు బ్రాండే కారణం
- 2,300 ఎకరాల్లో రూ.22వేల కోట్లతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు
- రాయలసీమలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటుతో 10వేల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం
- ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
- మన నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా.. దేశ అవసరాలకు కూడా ఉపయోగపడనుంది
- ఇలాంటి ప్రాజెక్టులతో విద్యుత్ ఛార్జీలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం..త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తాం
- గత ప్రభుత్వం రోడ్లపై గుంతలనూ పూడ్చలేకపోయింది.. ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేకపోయారు
- డీఎస్సీ ద్వారా 16వేల టీచర్ పోస్టులను వచ్చే నెలలో భర్తీ చేస్తాం
- ప్రస్తుతం టాటా ఎనర్జీ, టీసీఎస్ సహా అనేక సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి : మంత్రి నారా లోకేశ్

**గుత్తి:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. వివిధ సంస్థలు పెట్టుబడి పెట్టేందుకు సీఎం చంద్రబాబు బ్రాండే కారణమని చెప్పారు. అనంతపురం జిల్లా గుత్తి మండల బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్‌కు మంత్రి లోకేశ్ భూమిపూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ. 22వేల కోట్లతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. భూమిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. రాయలసీమలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటుతో 10వేల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటామని లోకేశ్ చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మన నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా.. దేశ అవసరాలకు కూడా ఉపయోగపడనుందని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులతో విద్యుత్ ఛార్జీలు తగ్గించే ప్రయత్నం ..2వ పేజీలో




## కేంద్రం కొత్త స్ట్రాటజీ

**ప్రపంచం ముందు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని బట్టబయలు చేయబోతోంది**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ సహా ఇప్పటికే అనేక తక్షణ చర్యలు చేపట్టిన భారత్ ఇప్పుడు కొత్త ఇనీషియేటివ్ తీసుకోబోతోంది. ప్రపంచం ముందు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని బట్టబయలు చేయబోతోంది...

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ సహా ఇప్పటికే అనేక తక్షణ చర్యలు చేపట్టిన భారత్ ఇప్పుడు కొత్త ఇనీషియేటివ్ తీసుకోబోతోంది. ప్రపంచం ముందు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని బట్టబయలు చేయబోతోంది. పహల్గాంలో 26 మంది ప్రాణాలు బలిగొన్న ఉదంతాన్ని, అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి.. ప్రపంచ దేశాలకు వివరించడానికి భారత ప్రభుత్వం అన్ని పార్టీల ఎంపీ ప్రతినిధుల బృందాన్ని విదేశాలకు పంపనుంది. కశ్మీర్‌పై పాకిస్తాన్ దురాగతాన్ని తిప్పికొట్టడానికి, పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదాన్ని బహిర్గతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించారు. ఇందుకోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వివిధ రాజకీయ పార్టీల పార్లమెంటు సభ్యుల (ఎంపీలు) ప్రతినిధులను కీలకమైన ప్రపంచ రాజధానులకు పంపడానికి సన్నాహాలు చేస్తోంది. ఉగ్రవాద దాడులపై భారతదేశ దృక్పథాన్ని ప్రదర్శించడం, నిరంతర సీమాంతర ఉగ్రవాద ..2వ పేజీలో

## భారత బలగాలు తిరుగులేని ధైర్య సాహసాలు...
# ప్రదర్శించాయి

- పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించింది
- జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నాం
- సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నాం
- సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్

**అమరావతి:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మన స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ ..2వ పేజీలో

> భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు.



## రికార్డు సృష్టించేలా విశాఖలో...
# అంతర్జాతీయ యోగా డే..

**అంతర్జాతీయ యోగా డే నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం**

- మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలి
- జూన్ 21న విశాఖలో ప్రధాని మోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలి
- నెల రోజుల పాటు యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వాలి
- విశాఖలో లక్షల మందితో కలిసి ప్రధాని మోదీ యోగాసనాలు వేస్తారు
- ఆర్‌కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే..
- యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి



అమరావతి: రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలన్నారు. జూన్ 21న విశాఖలో ప్రధాని మోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నెల రోజుల పాటు యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. విశాఖలో లక్షల మందితో కలిసి ప్రధాని మోదీ యోగాసనాలు వేస్తారని, ఆర్‌కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహించనున్నట్టు వెల్లడించారు. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సీఎం అన్నారు



## విజయవాడలో
# తిరంగా ర్యాలీ..

**హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్**

**ఉగ్రవాదంపై పోరాడుతున్న సైనిక దళాలకు సెల్యూట్: చంద్రబాబు**

**దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం: పవన్ కల్యాణ్**

**విజయవాడ:** నగరంలో వేలాది మందితో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యే, భాజపా, తెదేపా, జనసేన నాయకులు, నగరవాసులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రత చాటేలా విద్యార్థులు గీతాలాపన చేశారు.

**ఉగ్రవాదంపై పోరాడుతున్న సైనిక దళాలకు సెల్యూట్: చంద్రబాబు**

జాతీయ జెండా చూడగానే దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని సీఎం చంద్రబాబు అన్నారు. "మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ చెప్పింది. ఉగ్రవాదులు ఈ దేశంపైకి కన్నెత్తి చూడకుండా జవాబిచ్చాం. దేశ ప్రజలంతా సైనిక దళాల పరాక్రమం చూశారు. వారి భూ భాగంలోకి ..2వ పేజీలో

# విజయవాడలో తిరంగా ర్యాలీ..

**(మొదటిపేజీ తరువాయి)** వెళ్లి ఉగ్రతండాలను ధ్వంసం చేశాం. దేశ రక్షణలో పాతికేళ్ల కుర్రాడు మురళీ నాయక్ మనకు



స్ఫూర్తి. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా అంతం చేయాలని మోదీ సంకల్పం తీసుకున్నారు. భారత్‌పై దాడి చేస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది. మీ కుట్రలు, కుతంత్రాలు భారత్‌ను ఏమీ చేయలేవు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ ఉన్నారు" అని చంద్రబాబు అన్నారు.

**దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం: పవన్ కల్యాణ్**

"భారత్‌లో జరిగిన ఉగ్రదాడులన్నింటిలో పాకిస్థాన్ హస్తం ఉంది. వారి దేశాన్ని పాలించుకోలేక.. అభివృద్ధి చెందుతున్న భారత్‌లో కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశ విభజన జరిగినప్పటి నుంచి మనపై అనేక దాడులు జరిగాయి. దేశంలోని వివిధ నగరాల్లో పేలుళ్లకు పాల్పడింది. భారత్ అభివృద్ధిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోతోంది. మన దేశం అభివృద్ధి చెందుతుంటే తట్టుకోలేక శత్రుదేశం అనేక దాడులు చేసింది. పోతే సైనికుడిగా పోవాలి అని మురళీ నాయక్ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. దేశ భక్తి అంటే ఏంటో మురళీ నాయక్ చేసి చూపించారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీకి అండగా ఉంటాం. దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం. ఇది కొత్త భారతం అని పాకిస్థాన్ గ్రహించాలి. తిరంగా యాత్రలో పాల్గొన్న ప్రజలకు అభినందనలు" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

### భారత బలగాలు తిరుగులేని...
## ధైర్య సాహసాలు ప్రదర్శించాయి

**(మొదటిపేజీ తరువాయి)** కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ట షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

### చంద్రబాబు బ్రాండ్‌తోనే
## ఏపీలో పెట్టుబడులు



**(మొదటిపేజీ తరువాయి)** చేస్తున్నామన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని ఈ సందర్భంగా లోకేశ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం రోడ్లపై గుంతలనూ పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేకపోయారన్నారు. ప్రస్తుతం టాటా ఎనర్జీ, టీసీఎస్ సహా అనేక సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని లోకేశ్ వివరించారు. డీఎస్సీ ద్వారా 16వేల టీచర్ పోస్టులను వచ్చే నెలలో భర్తీ చేస్తామన్నారు.

### తిరంగా యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి: కిషన్ రెడ్డి

పహల్గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. శనివారం చేపట్టబోయే తిరంగా యాత్ర గురించి ఆయన వివరాలు వెల్లడించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. " ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో పర్యాటకులపై పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదులు అత్యంత క్రూరంగా 26 మందిని కాల్చి చంపేశారు. మృతుల్లో 25 మంది భారతీయులు, మరొకరు నేపాల్ నుంచి వచ్చిన టూరిస్ట్ ఉన్నారు. ఈ ఉగ్రదాడి మానవత్వానికి సవాలుగా నిలిచింది. పిల్లల ముందు తండ్రిని, భార్యల ముందు భర్తలను అత్యంత క్రూరంగా హత్య చేసిన ఘటన ప్రపంచంలో తొలిసారి జరిగింది. పెహల్గామ్ ఘటనను యావత్ దేశంతో పాటు అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండించింది. ప్రధాని నరేంద్ర మోదీ సంఘటన జరిగిన రోజే విదేశీ పర్యటనను అర్థంతరంగా ముగించుకొని తిరిగి ఇండియాకు వచ్చేశారు. ఉగ్రదాడి ఘటన జరిగిన వెంటనే హెూంమంత్రి అమిత్ షా స్వయంగా సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. మానవ సమాజానికి సవాలుగా నిలిచిన, సెక్యులరిజానికి భంగం కలిగించి, దేశ సమగ్రతకు సవాలుగా మారిన ఈ ఘటనకు కారణమైన వారిని వదిలిపెట్టేది లేదని, ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హెచ్చరించారు. ఆ తరువాత మే 6 రాత్రి ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను భారత సైనికులు అత్యంత చాకచక్యంగా, సమర్థవంతంగా, ప్రపంచం ప్రశంసించే విధంగా ధ్వంసం చేశారు.

## ఇక, పాక్ బ్రతుకు బట్టబయలు..

**(మొదటిపేజీ తరువాయి)**

బాధితురాలిగా భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లని ప్రపంచానికి చాటి చెప్పడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఇతర సంబంధిత ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపడతారు. దీంతో ఇప్పుడు.. సరిహద్దుల ఆవల నుంచి పుట్టుకొచ్చే ఉగ్రవాదంపై భారత్ తన వాణిని ప్రపంచ దేశాల ముందు బలంగా వినిపించబోతోంది. ఈ దౌత్య ప్రచారానికి మద్దతు ఇవ్వడానికి విదేశాలలో ఉన్న భారత మిషన్లు పార్లమెంటరీ బృందాలతో కలిసి పనిచేస్తాయి. ఈ బృందంలో అధికార బీజేపీ ఎంపీలతో పాటు, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తదితరులు ఉండే అవకాశం ఉంది. దీనికి సంబంధించి కేంద్రం త్వరలోనే అధికారిక ప్రకటన వెలువరించే అవకాశం ఉంది. భారత్ ఈ తరహా కార్యక్రమం చేపట్టడం ఇదే తొలిసారి.

### అమెరికాలో ఉండే భారతీయులకు
## షాకిచ్చిన ట్రంప్ సర్కార్..!

**ఇప్పుడు ఒక వ్యక్తి అమెరికా నుండి తక్కువ డబ్బు పంపినా, అతను అమెరికన్ పౌరుడు కాకపోతే లేదా అమెరికన్ పౌరసత్వం పొందకపోతే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అమెరికాలో పెద్ద సంఖ్యలో భారతీయులు నివసిస్తున్నారు. ఎన్నారైలు అత్యధికంగా డబ్బు పంపే అగ్ర దేశాల జాబితాలో..**




ఈ వార్త అమెరికాలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయులకు నిరాశ కలిగించింది. ఇప్పుడు అమెరికాలో నివసిస్తున్న ఎన్నారైలు ఇంటికి డబ్బు పంపినందుకు అదనంగా 5% పన్ను చెల్లించాల్సి రావచ్చు. ఈ పన్నును H1B వీసా హెూల్డర్లు, గ్రీన్ కార్డ్ హెూల్డర్లు సహా ఇతర దేశాల పౌరులందరూ చెల్లించాల్సి ఉంటుంది. ఈ బిల్లు అమెరికా పార్లమెంటులో ఆమోదం పొందిన తర్వాత అక్కడ పనిచేసే లక్షలాది మంది భారతీయులపై ఇది ప్రభావం చూపుతుంది. వారు క్రమం తప్పకుండా తమ ఇళ్లకు డబ్బు పంపుతారు. 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' అనే ఈ బిల్లును ఇటీవల యుఎస్ హౌస్ వేస్ అండ్ మీన్స్ కమిటీ విడుదల చేసింది. ఈ 389 పేజీల పత్రంలోని 327వ పేజీలో అటువంటి అన్ని డబ్బు బదిలీలపై 5% పన్ను విధించే నిబంధన గురించి ప్రస్తావన ఉంది. అయితే అందులో కనీస మొత్తం గురించి ప్రస్తావించలేదు.


**ఇప్పుడు మీరు అమెరికా నుండి డబ్బు పంపడంపై పన్ను:** ఇప్పుడు ఒక వ్యక్తి అమెరికా నుండి తక్కువ డబ్బు పంపినా, అతను అమెరికన్ పౌరుడు కాకపోతే లేదా అమెరికన్ పౌరసత్వం పొందకపోతే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అమెరికాలో పెద్ద సంఖ్యలో భారతీయులు నివసిస్తున్నారు. ఎన్నారైలు అత్యధికంగా డబ్బు పంపే అగ్ర దేశాల జాబితాలో భారతదేశం కూడా ఉంది. మార్చి 2024లో విడుదలైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వే ప్రకారం.. 2023-24 సంవత్సరంలో అమెరికాలో నివసిస్తున్న భారతీయులు అక్కడి నుండి తమ కుటుంబాలకు, వారి దేశంలోని బంధువులకు 32 బిలియన్ డాలర్లు పంపారు. అమెరికాలో దాదాపు 4.5 మిలియన్ల మంది భారతీయులు ఉన్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ అంచనా ప్రకారం.. ప్రస్తుతం అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో 32 లక్షల మంది భారత సంతతికి చెందినవారు.

# భారత్, పాక్ అందుకే సీజ్‌ఫైర్‌కు ఒప్పుకున్నాయి..!

### మరోసారి ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణకు డొనాల్డ్ ట్రంప్ తన పాత్రను ప్రముఖంగా చూపిస్తున్నారు. వ్యాపార సంబంధాలను బలోపేతం చేయడం ద్వారా యుద్ధాన్ని నివారించినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ వాదనకు మద్దతుగా నిజమైన ఆధారాలు లేకపోవడంతో వివాదం నెలకొంది. ట్రంప్ ప్రకటనల వెనుక ఉన్న నిజానికతను ఈ వ్యాసం పరిశీలిస్తుంది.**

భారత్, పాకిస్థాన్ నేను చెబితేనే యుద్ధం ఆపేశాయంటూ క్రెడిట్ కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆపసోపాలు పడుతున్నారు. ఇప్పటికే పలుమార్లు ఈ అంశంపై స్పందించిన ట్రంప్ తాజాగా మరోసారి భారత్, పాక్ కాల్పుల విరమణపై మాట్లాడారు. ఖతార్‌లోని ఒక స్థావరంలో ఉన్న అమెరికన్ సైనికులతో ట్రంప్ మాట్లాడుతూ.. "గత వారం భారత్, పాకిస్తాన్ మధ్య సమస్యను పరిష్కరించడానికి తాను కచ్చితంగా సహాయం చేశానని, మరింత ఎక్కువయ్యే ప్రతికూల పరిస్థితిని తాను పరిష్కరించాను. అయితే మొత్తం నేనే చేశానని చెప్పదలచుకోలేదు%ౌ% కానీ గత వారం భారత్, పాకిస్తాన్ మధ్య సమస్యను పరిష్కరించడానికి నేను కచ్చితంగా సహాయం చేశాను, ఇది మరింత శత్రుత్వంగా



మారుతుండగా, అకస్మాత్తుగా మీరు వేరే రకం క్షిపణులను చూడాల్సి వచ్చేది, కానీ, మేం దాన్ని పరిష్కరించాం" అని ట్రంప్ అన్నారు. అమెరికా రెండు దేశాలతో వాణిజ్యాన్ని పెంచే అవకాశం ఉండటం వల్ల కాల్పుల విరమణ సులభతరం అయిందని కూడా ఆయన పేర్కొన్నారు. వారితో వాణిజ్యం గురించి మాట్లాడాం, యుద్ధానికి బదులుగా వాణిజ్యం చేద్దాం అని నేను ఇరు దేశాలతో చెప్పాను, దాంతో ఇరు దేశాలు సంతోషంగా కాల్పుల విరమణకు ఒప్పుకున్నాయని ట్రంప్ వెల్లడించారు. భారత్, పాక్ దాదాపు వెయ్యి సంవత్సరాలుగా పోరాడుతున్నాయి. ఈ సమస్యను తాను పరిష్కగలనని నమ్మానని, అలాగే పరిష్కరించానంటూ పేర్కొన్నారు.

### తెలంగాణ విద్యుత్తు రంగానికి
## దిశానిర్ద్దేశం..

### అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

**అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్తును వినియోగించుకునే ప్రణాళికపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే పాదచారుల మార్గాలు, నాలాలపై సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమీక్షా..**

తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్తు డిమాండ్ పెరగడంతో, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి చర్యలు, పారిశ్రామిక విస్తరణ నేపథ్యంలో విద్యుత్తు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉండటంతో దీన్ని ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించాలన్నారు.



**పెట్టుబడులు వెల్లువెత్తిన నేపథ్యం...** తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటికే రికార్డు స్థాయిలో పెట్టుబడులు వచ్చాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రాజెక్టులు (మెట్రో, ఎలక్ట్రిక్ వెహికిల్స్) వృద్ధి చెందుతున్నందున, విద్యుత్తు అవసరాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. ఇందుకోసం పునరుత్పాదక విద్యుత్తుపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.

**విద్యుత్తు డిమాండ్ పెరుగుదల - గణాంకాలు...** గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది విద్యుత్తు డిమాండ్ 9.8 శాతం పెరిగింది. 2024లో అత్యధికంగా 17,162 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. 2025%-%26 నాటికి ఇది 18,138 మెగావాట్లకు, 2034%-%35 నాటికి 31,808 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఇదే సమయంలో విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

**మూడు సంవత్సరాల విద్యుత్తు ప్రణాళిక..** రాబోయే మూడు సంవత్సరాల్లో విద్యుత్తు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నందున, ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. నీటిపారుదల ప్రాజెక్టులు, మెట్రో విస్తరణ, రైల్వే ప్రాజెక్టులు, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్ అవసరాల కోసం విద్యుత్తు డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్ల అవసరాలకూ సరిపడే విధంగా విద్యుత్తు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**క్లీన్ ఎనర్జీ, ఫ్లోటింగ్ సోలార్‌పై దృష్టి...** క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి రాష్ట్రంలో ఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని, ఇటీవల ప్రవేశపెట్టిన 'క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ'పై అధికారులు పూర్తి ఫోకస్ పెట్టాలని సూచించారు. విద్యుత్తు రంగంలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలను పెట్టుబడులకు ఆకర్షించాలని చెప్పారు.

**డేటా సిటీ - హైదరాబాద్ భవిష్యత్ దిశ...** హైదరాబాద్ దేశంలోని గ్లోబల్ కెపాబులిటీ సెంటర్ల హబ్‌గా మారిందని, త్వరలో డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చెందబోతుందని సీఎం తెలిపారు. డేటా సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. దీంతో వచ్చే విద్యుత్తు అవసరాలను ముందుగానే గుర్తించి, ప్లానింగ్ చేసుకోవాలన్నారు.

**ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు విద్యుత్తు ప్రణాళిక...** అవుటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్‌షిప్‌లకు కావాల్సిన విద్యుత్తు అవసరాలపై హెచ్ఎండీఏతో విద్యుత్తు శాఖ సమన్వయం చేయాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో విద్యుత్తు డిమాండ్‌కు తగిన విధంగా సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడ్, విద్యుత్తు లైన్ల ఆధునీకరణ కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు.

**ఫ్యూచర్ సిటీకి ప్రత్యేక విద్యుత్తు ప్రణాళిక...** ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో విద్యుత్తు టవర్లు, పోల్స్, లైన్లు బహిరంగంగా కనిపించకూడదని, హైటెన్షన్ లైన్లను కూడా ఆ ప్రాంతం నుంచి తరలించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఆ ప్రాంతానికి పూర్తిగా భూగర్భ విద్యుత్తు లైన్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

**స్మార్ట్ పోల్స్ పై ప్రయోగాత్మక చర్యలు...** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేయాలని, తొలిదశలో సచివాలయం, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో అమలు ప్రారంభించాలని చెప్పారు.

**సోలార్ విద్యుత్తు వినియోగానికి ప్రణాళిక...** అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్తును వినియోగించుకునే ప్రణాళికపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే పాదచారుల మార్గాలు, నాలాలపై సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

**సమీక్షా సమావేశానికి హాజరైన అధికారులు...** జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, టీజీ రెడ్కో ఎండీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నక్సల్స్‌కు సింహస్వప్నం రోలో జాగిలం ఇక లేదు!

### ఎన్‌కౌంటర్‌లో తేనెటీగల దాడిలో మృతి

**ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో పాల్గొన్న CRPFకు చెందిన బెల్జియన్ మాలినోయిస్ జాగిలం 'రోలో' తేనెటీగల దాడిలో మృతి చెందింది. నక్సలైట్ల రహస్య స్థావరాలను వెతుకుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. తీవ్రంగా గాయపడిన రోలో చికిత్స పొందే లోపు మరణించింది.**

ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ రహస్య స్థావరాలు, పేలుడు పదార్థాల కోసం వెతుకుతూ CRPFకు చెందిన జాగిలం తేనెటీగల దాడిలో అమరుడైంది. కర్రెగుట్ట కొండలలో సీఆర్‌పీఎఫ్, నక్సలైట్ల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్లో తేనెటీగలు అకస్మాత్తుగా దాడి చేశాయి. తేనెటీగల దాడిలో బెల్జియన్ మాలినోయిస్ K9 రోలో అనే జాగిలం బలైంది. తేనెటీగలు కుట్టడం వల్ల తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఛత్తీస్‌గఢ్ - తెలంగాణ సరిహద్దులో నక్సలైట్లపై జరిగిన 21 రోజుల భారీ దాడుల్లో CRPF, ఛత్తీస్‌గఢ్ పోలీసులు నిర్వహించిన ఆపరేషన్‌లో K9 రోలో భాగమైంది. ఆ బృందం నక్సల్స్‌ను వెతికి చంపుతుండగా కొండల అటవీ ప్రాంతంలో అకస్మాత్తుగా తేనెటీగల గుంపు వారిపై దాడి చేసింది. వారి దాడిలో రోలో తీవ్రంగా గాయపడి చికిత్స కోసం తీసుకెళుతుండగా మార్గమధ్యలో మరణించింది. ఏప్రిల్ 2024లో ఈ జాగిలాన్ని నక్సల్ వ్యతిరేక విధుల కోసం CRPF 228వ బెటాలియన్‌కు పంపారు. రోలో మరణానంతరం ప్రశంసా డిస్క్‌తో సత్కరించాలని నిర్ణయించారు. రోలో అంత్యక్రియలకు ముందు గౌరవ వందనం సమర్పించారు. రోలో సైనికుడిగా పనిచేశాడు. అతను నక్సలైట్ రహస్య స్థావరాలను, పేలుడు పదార్థాలను కనుగొనడంలో నిపుణుడు. కాగా రోలోను తేనెటీగల దాడి నుండి రక్షించడానికి, అతని హ్యాండ్లర్ ప్లాస్టిక్ షీట్‌తో కప్పాడు, కానీ తేనెటీగలు షీట్‌లోకి ప్రవేశించి కుట్టాయి. ఆ నొప్పితో రోలో ప్లాస్టిక్ షీట్‌ను తొలగించింది. దీని వలన మరిన్ని తేనెటీగలు జాగిలంపై దాడి చేశాయి. వందలాది తేనెటీగల దాడిలో రోలో తీవ్రంగా గాయపడింది. చికిత్స పొందేలోపే మరణించింది.

## రమాదేవి మెరుగైన వైద్యం కోసం...
# రక్తదానం చేసిన సూర్య

**పామిడి మే 16 సూర్య న్యూస్ :** పట్టణానికి చెందిన రమాదేవి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడ వైద్యులు మీకు మెరుగైన చికిత్స



చేయాలంటే రక్తం తక్కువ ఉన్నందున మీకు రక్తం అవసరమని తెలియజేశారు.వెంటనే రమాదేవి బంధువులు అభయ బ్లడ్ డోనర్స్ కి సంప్రదించగా వెంటనే స్పందించి పట్టణంలో నివాసం ఉంటున్నాటువంటి పవన్ కళ్యాణ్ వీరాభిమాని సూర్య ని సంప్రదించారు.సూర్య వెంటనే జిల్లా కేంద్రానికి వెళ్లి రక్తదానం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు రమాదేవి కుటుంబ సభ్యులు పవన్ కళ్యాణ్ వీరాభిమాని సూర్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సామాజిక సేవకు అంతర్జాతీయ అవార్డులు
# సొంతం చేసుకున్న ధర్మవరం వాసి






**ధర్మవరం మే 16 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన కృష్ణాపురం ఆఫ్సర్ కు తన సామాజిక సేవ కు గుర్తింపుగా అంతర్జాతీయ మనం బుక్ ఆఫ్ రికార్డ్ లో నమోదు చేస్తూ నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా శుక్రవారం ఆయనకు ప్రశంస పత్రాన్ని పంపించారు అవార్డు గ్రహీత కృష్ణాపురం ఆఫ్సర్ మాట్లాడుతూ తను అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించానని మరియు మనం ఫౌండేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా అదేవిధంగా బ్లడ్ ఆర్గనేషన్ గ్రూప్ ఏర్పాటుచేసి గత కొన్ని సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవను గుర్తించి అంతర్జాతీయ మనం బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మరియు గ్లోబల్ పీస్ ఇంటర్నేషనల్ అవార్డు 2025 లో తన పేరు నమోదు చేసినందుకు అంతర్జాతీయ మనం ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ అడ్వకేట్ డాక్టర్ చక్రవర్తి కి కృతజ్ఞతలు తెలిపారు ఇప్పటికే తన సేవకు పలు అంతర్జాతీయ అవార్డులు తొ పాటు డాక్టరేట్ అవార్డులను సొంతం చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు అవార్డు గ్రహీతకు పట్టణంలోని పలువురు సామాజిక సేవ ఆర్గనేషన్ వ్యవస్థాపకులు పట్టణ ప్రముఖులు తదితరులు అభినందించారు.

# జాతీయ డెంగు దినోత్సవ ర్యాలీ

**చింతలపూడి మే 16 సూర్య న్యూస్ :** పట్టణంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా చింతలపూడి మలేరియా సబ్– యూనిట్ వారి ఆధ్వర్యంలో రాఘవపురం,









ఎర్రగుంటపల్లి పీహెచ్సీల పరిధిలో ఉన్న సిబ్బంది స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద నుండి చింతలపూడి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగుంటపల్లి వైద్యాధికారిని డాక్టర్ గీత మాట్లాడుతూ నీరు నిల్వలు లేకుండా ప్రజలు ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వాడి పడవేసిన వస్తువులలో నీరు లేకుండా చూడాలని ప్రజలకు తెలియజేశారు. అలాగే మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే గురించి తెలియజేశారు. ఈ ర్యాలీలో ఎం పి హెచ్ ఈ ఓ శ్రీనివాస్ మరియు ఆశలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఈసెట్ ప్రవేశ పరీక్షలో శ్రీ సాయి పాలిటెక్నిక్
# విద్యార్థుల విజయ కేతనం

**అన్నమయ్య బ్యూరో మే 16 సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి పాలిటెక్నిక్ కళాశాల తృతీయ సంవత్సర విద్యార్థులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల



చేసిన ఈ సెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభ కనపరి చారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూని కేషన్ విభాగం నుండి సాయి కళ్యాణి512 ర్యాంకు,



స్వరూప లహరి 652 ర్యాంక్, సభా ఫిర్దోస్ 708 ర్యాంక్, మెకానికల్ విభాగం నుండి సి.మహేష్1903 ర్యాంక్, ఎలక్ట్రికల్ విభాగం నుండి నిసార అహ్మద్ 1276, మరియు సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి ముషారఫ్ అలీ 1585 ర్యాంక్ సాధించారని కళాశాల డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్సులు ఎంచుకున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండి నిర్దిష్ట ప్రణాళికతో అకాడమిక్ అంశాలతో పాటు పోటీ పరీక్షలకు కూడా ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని తద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలను పొందగలుగుతున్నారని అభిప్రాయపడ్డారు. ఇంతే కాకుండా కళాశాలలో కమ్యూనికేషన్స్ స్కిల్స్, అర్థమెటిక్, ప్రాజెక్టు ఇంటర్న్ షిప్ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నామని వివరించారు. ఈ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలలో పాలీసెట్ ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసుకోవచ్చని సూచించారు. ఈసెట్ ప్రవేశ పరీక్షలు ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, పాలిటెక్నిక్ విభాగపు ఇంచార్జ్ వి. ప్రతాప్ రావు వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

# జవాన్లకు అత్యాధునికరణ క్షిపణులు అందించడం ఆనందంగా ఉంది

### సైనికుల సేవలు అభినందనీయం..ఆపరేషన్ సింధూర్ కి ప్రధాన నాయకత్వం వహించిన మోదీకి ధన్యవాదాలు

### ప్రపంచ పటంలో పాక్ లేకుండా చేసే శక్తి భారత్ కిఉంది

**పార్వతీపురం మే 16 సూర్య న్యూస్ :** భారతదేశం కోసం అనునిత్యం శ్రమిస్తూ ప్రత్యర్థులను మట్టి కరిపిస్తూ తమ ప్రాణాలను సైతం అర్పిస్తున్న భారత సైనికుల సేవలు అభినందనీయమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. భారత్ పై దాడి చేసిన పాకిస్తాన్ ను ఆపరేషన్ సింధూర్ ద్వారా ఎదురుదాడి చేసి విజయవంతం అయిన సందర్భంగా భారత సైనికులకు మద్దతుగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండాలు పట్టుకొని తిరంగా ర్యాలి నిర్వహించారు. పార్వతిపురం పాత బస్టాండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి, జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది . ఈ ర్యాలీ లో ప్రముఖ వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జై జవాన్... భారతమాతాకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియా ముఖంగా మాట్లాడుతూ..




నాకైతే జాతీయగీతం విన్నా, జాతీయ పథకం చూసినా నాలో తెలియని ఉత్తేజం వస్తుందని, దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మన భారతీయ సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీకి పిలుపునివ్వడం జరిగిందని, ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. మన భారత ప్రభుత్వం జవాన్లకు అత్యాధునికరణ ఆయుధాలు,క్షిపణులు అందిం చడం ఆనందంగా ఉందని, ఈ కారణం వల్లే ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయ్యిందని అన్నారు. ఇండియాతో పెట్టుకుంటే నామరూపాలు లేకుండా చేస్తామని మన సైనికులు పాకిస్థాన్ కు ఆపరేషన్ సింధూర్ ద్వారా రుజువు చేశారన్నారు. మనం తలచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ మ్యాప్ ను తొలగించే శక్తి ఉందన్నారు.ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ కి ప్రధాన నాయకత్వం వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నానని, ఇదే స్ఫూర్తితో మన భారతదేశాన్ని అందరం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## జర్నలిజంలో రేగాన షణ్ముఖ రావుకు
# ఏ.యు. డాక్టరేట్

**పార్వతీపురం మన్యం మే 16 సూర్య న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్న లిజం విభాగ పరిశోధక విద్యార్థి, పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు వాసి అయిన రేగాన షణ్ముఖ రావు కు డాక్టరేట్ లభించింది.



ప్రస్తుతం ఆంధ్రకేశరి విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి పర్యవేక్షణలో డిఫ్యూజన్ ఆఫ్ ఇన్నోవేషన్ అమోంగ్ షెడ్యూల్ క్యాస్ట్ పాపులేషన్ : ఏ స్టడీ ఆఫ్ మోసూరు విలేజ్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ అనే అంశంపై జరిగిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను షణ్ముఖరావు శుక్రవారం అందు కున్నారు. ఈ సందర్భంగా ఆయన్ని విభాగాచార్యులు, పరిశోధకులు అభినందించారు. ప్రస్తుతం షణ్ముఖరావు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమాచార పౌర సంబంధాల శాఖ లో పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పి.ఆర్.ఓ.) గా విధులు నిర్వహిస్తున్నారు.

## మే నెల 20 న జరగబోయే
# సార్వత్రిక సమ్మె వాయిదా

**: సిఐటియు నాయకులు**

**ధర్మవరం మే 16 సూర్య న్యూస్** మే నెల 20న జరగబోయే సార్వత్రిక సమ్మె వాయిదా వేయడం జరిగిందని సిఐటియు నాయకులు జెవి రమణ, టి. అయుబ్ ఖాన్, ఎస్హెచ్ భాష



ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మే 20న దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మె ప్రస్తుత దేశ పరిస్థితులకనుగుణంగా. సమ్మె నిర్వహించడం సమంజసంగా ఉండదని జాతీయ నాయకులు తెలపడం జరిగిందన్నారు. భారత దేశంలో అనేక సామాజిక సంక్షోభాలు జరుగుతున్న, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యవస్థ నిర్వీర్యం చేయడం కోసం నాలుగులేబర్ కోడ్ లను అమలు చేసే ప్రయత్నం ముమ్మరంగా చేస్తున్నదని ,కార్మికుల కనీస వేతన అమలు చేయడం లేదని వారు తెలిపారు. ఎనిమిది గంటల పని విధానాన్ని లేకుండా చేస్తున్నదని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నదని,పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం సాధ్యంకాదని తెలిపారు. కానీ బడా పెట్టబడుదారులకు దాదాపుగా 69 వేలకోట్లు మాఫీచేయడం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యమవుతుందని, కావున ఇటువంటి అనేక విధానాలను అమలు చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నదని తెలిపారు. కానీ ఇటువంటి సందర్భంలో సామాజిక పరిస్థితులు బట్టి ఈనెల జరిగే సమ్మెను జూలై 9 వ తారీఖుకు వాయిదా వేయడం జరిగిందని ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలోఎల్ ఆదినారాయణ, ఎం బాబు, బొగ్గు నాగరాజు, నాగవేణి ,జయమ్మ, అనిల్ ,దస్తగిరి ,తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామంలో
# పల్లె నిద్ర కార్యక్రమం

**చింతలపూడి మే 16 సూర్య న్యూస్** చింతలపూడి సర్కిల్ ప్రాంతాలలో పోలీస్ లు అంటే ప్రజలకు మిత్రులు పోలీస్ లు అంటే ప్రజలకు అభయ హస్తం పోలీస్ లు అంటే ధైర్యం





అంటూ ఏలూరు జిల్లా ఎస్ పి ఆదేశాల అనుసారం చింతలపూడి సర్కిల్ లో పల్లె నిద్ర కార్యక్రమాలు చేపడుతున్నారు సిఐ రాజశేఖర్, ఎస్ ఐ కుటుంరావు సిబ్బంది. సామాన్యంగా పల్లె నిద్ర అంటే ఓ మోస్తరు గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం చేపడతారు.అయితే మండలం లో మారుమూల గ్రామం అయిన మేడి ఎల్లప్ప గూడెంలో గురువారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు సీఐ రాజశేఖర్ ఇప్పటి వరకు ఏ ప్రజా ప్రతినిధి గానీ ,ఏ అధికారి గానీ రాత్రి పూట ఇలా ప్రజల కోసం ప్రజలతో ఉన్న రోజులు లేవని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ రాజశేఖర్ గ్రామస్థులతో మమేకమై నేరాలకు పాల్పడరాదని,రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,ఐకమత్యంగా ఉండాలని, తదితర సూచనలు చేశారు అని గ్రామస్తులు తెలిపారు.ఏది ఏమైనా ప్రభుత్వం,జిల్లా ఎస్పీ ప్రతాప శివ కిశోర్ ఆదేశాల మేరకు చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమం ప్రజల్లో ధైర్యం నింపుతుంది అని,ఫ్రెండ్లీ పోలీస్ వల్ల నేరాల నియంత్రణ జరుగుతుందని పలు ప్రజా సంఘాలు వారు హర్షం వ్యక్తం చేశారు.

## సురప్పకట్ట చెరువు ప్రాంతంలో ప్రజలకు
# ఆహ్లాదాన్ని అందిస్తాం...మున్సిపల్ చైర్మన్

**హిందూపురం మే16సూర్య న్యూస్ :** స్థానిక పట్టణం లొని సూరప్ప కట్ట చెరువు ప్రాంతంలో ప్రజలకు ఆహ్లాదకరమైన కనువిందుకులు కలిగిస్తూ త్వరలోనే ప్రాంతమంతా సుందరీకరణ



చేస్తూ నీటితో నింపి బోటింగ్ పచ్చదనం పార్క్ వాకింగ్ ట్రాక్ ఇతరత్రా ప్రజలకు ఉపయోగమైన టువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా అటవి శాఖ అధికారి మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు ఇతర అధికారంతో కలిసి శుక్రవారం సురప్పు కట్ట ప్రాంతాన్ని సందర్శించారు. చెరువు ప్రాంతమంతా చదును చేసి చక్కటి నీటితో నింపడం పచ్చదనంతో కళకళ లాడే విధంగా ఈ ప్రాంతమంతా తయారు చేసే విదంగాపచ్చదనంతో నింపడం ఇతరత్ర పనుల గురించి వేవ్ కన్సల్టెంట్ కంపెనీ తో డిజిటల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయమని తెలిపారు. అందుకు సంబంధించిన కన్సల్టెంట్ కంపెనీ వారు కూడా ఈ ప్రాంతాన్ని పరిశీలించారు.త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వారికి సూచించారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రభుత్వంతో మాట్లాడి అందుకు అవసరమైన నిధులు సమకూరుస్తున్నట్లు వారు తెలిపారు త్వరలోనే ఇవన్నీ పూర్తయి ప్రజలకు కనువిందు కలిగించే చక్కటి పర్యటన ప్రాంతంగా తయారు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# అధ్వానంగా గిరిజన గ్రామాల రోడ్లు

**పార్వతీపురం మన్యం మే 15 సూర్య న్యూస్ :** జిల్లాలోని సాలూరు నియోజకవర్గంలో పలు గిరిజన గ్రామాలు రోడ్లు అధ్వానంగా ఉన్నాయని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సాలూరు నియోజకవర్గం ఇన్చార్జి గేదెల రామకృష్ణ, ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకర్రావు తదితరులు మక్కువ మండలంలోని మక్కువ శంబర రోడ్డుకు సమీపంలో ఉన్న పి టి జి గిరిజన గ్రామమైన అంటి వలస రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ గ్రామస్తులతో మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా గ్రామానికి రోడ్డు వేసే నాథుడే లేకపోయాడని గ్రామస్తులు వాపోయారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. వైసిపి కూటమి నాయకులు గిరిజన గ్రామాల పట్ల సవతి ప్రేమ కనబరుస్తున్నారన్నారు. దీనికి ఉదాహరణగా అంటి వలస రోడ్డును చెప్పుకోవచ్చు అన్నారు. వర్షాకాలం వస్తే గ్రామానికి రాకపోకలు ఇబ్బంది కలుగుతుంది అన్నారు. పి.టి.జి గ్రామానికి ఇరు పార్టీల నాయకులు ఇచ్చిన ప్రాధాన్యత చూస్తే గిరిజనుల ఓట్లు



కోసమే నాయకులు అన్నట్లు ఉందన్నారు. అనంతరం సాలూరు మండలంలోని పందిరి మామిడి వలస గ్రామానికి చెందిన గతుకుల రోడ్డును పరిశీలించారు. గ్రామస్తులు ఇబ్బందులను గుర్తించి తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలన్నారు. అనంతరం కోదు కరకవలస, కొమ్మనవలస గ్రామాలకు రాకపోకలు సాగించే గోతులు రోడ్డును పరిశీలించారు. ఏ రోడ్డు చూసినా సాలూరు నియోజకవర్గంలో గోతులు గానే ఉన్నాయన్నారు. అనంతరం మామిడిపల్లి, బాగువలస రోడ్డును పరిశీలించారు. వైసీపీ పాలనలో రోడ్లన్నీ గోతుల మైమయ్యాయన్నారు. కూటమి పాలకులు వచ్చి ఏడాది అవుతున్న రోడ్లు మరమ్మత్తులకు నోచుకోలేదన్నారు. తక్షణమే గిరిజన గ్రామాలకు రోడ్లు సదుపాయాలు కల్పించాలని కోరారు. గిరిజన గ్రామాలకు రోడ్లు కల్పించేందుకు మంత్రి దృష్టి సారించాలన్నారు. సంక్రాంతి లోపు రోడ్లకు మరమ్మత్తులు చేపడతామన్న కూట మి నాయకులు మాట నిలబెట్టు కోలేకపోయారన్నారు. రోడ్లు గోతులు తేలడంతోనే వైసీపీని ఇంటికి పంపించారన్న విషయా న్ని కూటమి పాలకులు మర్చిపోరాదు అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

సూర్య



### పరిసరాల పరిశుభ్రతతో...

# డెంగ్యూ వ్యాధిని నివారించొచ్చు

**మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తిమ్మయ్య**

**హోలహర్వి మే 16సూర్య న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతో డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చుని మండల వైద్య అధికారి డాక్టర్ తిమ్మయ్య పేర్కొన్నారు.శుక్రవారం



హోలహర్వి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో సత్వర నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకరమైన జీవన విధానంతో డెంగ్యూ వ్యాధిని అరికట్టుట' నినాదంతో కార్యాచరణ చేపట్టామన్నారు.ఈ డెంగ్యూ వ్యాధికారక ఈడీస్ దోమ పగటిపూట కుట్టడం ద్వారా వ్యాధి సోకుతుందన్నారు.ఈ వ్యాధికారక దోమ నీటిలో వృద్ధి చెందుతుందని,పరిసరాల పరిశుభ్రత పాటించడం,నీరు నిలువ ఉండకుండా చూడటం,ఇలా పాటించడం ద్వారా 90% వ్యాధిని అరికట్ట వచ్చునని తెలిపారు.వ్యాధి ప్రభావిత ప్రాంతాల ప్రజలలో అవగాహన కార్యక్రమాలు,వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడం ద్వారా మరణాలను నివారించవచ్చునని తెలిపారు.

**వ్యాధి లక్షణాలు :-** ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం,తలనొప్పి విపరీతమైన కండరాలు,కీళ్ళ నొప్పులు కళ్ళు నొప్పులు,కంటి కదలిక తగ్గటం , నొప్పి ఒక్కొక్కసారి శరీరంలో ఎర్రటి దద్దుర్లు ఏర్పడుతాయన్నారు.చిగుళ్ళ నుండి రక్తస్రావం అధిక దాహం,నోరు ఎండిపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు.

**డెంగీ వ్యాధి మూడు రకాలుగా బయటపడవచ్చు:** డెంగీ జ్వరం...డెంగీ హెమరేజ్ జ్వరం...డెంగీ షాక్ సింగ్రోమ్ గా వెల్లడిఅవుతుందన్నారు.

**నివారణ చర్యలు :-** ఇంటిలోపల,ఇంటి ఆవరణలో ఎక్కడా మూతలేకుండా కొద్దిగా నీళ్ళుకూడా నిల్వ ఉండకూడదన్నారు.

**ఉదాహరణకు:-** పూలకుండీల క్రింద, పెంకులు, కొబ్బరిబోండాలు,రుబ్బురోళ్ళు,పనికి రాని వస్తువులు, పాతటైర్లు,తాగి పడేసిన టీ కప్పులు,సీసాలు,నీటి ట్యాంకులు,సంప్ లు,కూలర్లు,నీటి గుంటలుల్లో ఈ దోమ ఉత్పత్తి అవుతుందన్నారు.దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు ఆదినారాయణ సుగుణ,ఏ ఏన్ఎం భార్గవి, మహేశ్వరి,ల్యాబ్ టెక్నీషియన్లు,ఆశ వర్కర్లు శివమ్మ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల... అప్రమత్తంగా ఉండాలి

**మహానంది మే 15 సూర్య న్యూస్** డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణు కార్తికేయ, యంపి



హెచ్ ఈ ఓ హుసేన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి దోమల వల్ల వస్తుందని పరిసరాల పరిశుభ్రత పాటిస్తే దోమలను నివారించవచ్చు అన్నారు. దోమల నివారణతో డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ 3 "సి" (చెక్ , క్లీన్, కవర్)లను ఖచ్చింతంగా పాటించాలన్నారు. ఇంటి చుట్టుప్రక్కల నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు .నీటి గుంతలు ఉన్నచోట వేస్ట్ ఆయిల్, కిరోషిన్ చల్లాలన్నారు .. నీరు నిల్వ ఉండే తొట్టెలు, డ్రమ్ములపైన మూతలను ఉంచాలన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎస్ అమీనబి, సికిందర్, ఆరోగ్య కార్యకర్త భార్గవి, అరుణ, స్వరూప, ఆరోగ్య కార్యకర్తలు , ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం

**జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిడాక్టర్:ఖాజా మొద్దీన్**

**తొండూరు మే 16సూర్య న్యూస్:** పులివెందుల సబ్ యూనిట్ పరిధిలోని తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బోడెవారిపల్లె,మల్లెల గ్రామాలలో జాతీయ




డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్:అరిఫుల్లా ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మొద్దీన్ ప్రజలకు డెంగ్యూ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థులకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన శుభ్రత, పరిశుభ్రత పాటించడంలో భాగంగా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై వివరించారు. ఫ్రైడే-డ్రైడే గురించి అవగాహన కల్పించి ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేయడమైనది. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సి.హెచ్.ఓ. విజయ, సూపర్ వైజర్ శేశికళ, ఆరోగ్య కార్యకర్తలు షహనాజ్ బేగం, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు గంగా దేవి, వీర జ్యోతి పాల్గొన్నారు.

# అంతక్రియలకు ఆర్థిక సాయం

**: భజరంగ్ దళ్ దళం**

**ధర్మవరం మే 16 సూర్య న్యూస్ :** పట్టణం లో భజరంగ్ దళ్ దళం ఆధ్వర్యంలో చిట్టా ప్రసాద్, గోరక్ష ప్రముఖ్ మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ కి చెందిన మేర్ర గుడ్డి



ఈశ్వరమ్మ, అనారోగ్యం మరణించడం చాలా బాధాకరం అని ప్రస్తుతానికి మేర్ర గుడ్డి ఈశ్వరమ్మ, కుటుంబ సభ్యులకు ముత్యాలమ్మ, 10,050, రూపాయలు వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని తెలియజేశారు భవిష్యత్తులో మేర్ర గుడ్డి ఈశ్వరమ్మ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకి ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిట్టా ప్రసాద్, చింత రాఘవేంద్ర, పామి సేట్టి పద్మనాభం, ఎలాప ఓబులపతి, దేరాంగుల సూరి, అలూరి అది, చింతా సాయి, అరుణ్, జగదీష్, మద్దిలేటి చైతన్య,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో...

# అధికారపార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలి

**సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**

**మహబూబాబాద్ మే 16 సూర్య న్యూస్:** పదేళ్ళ బిఆర్ఎస్ పాలన అవినీతి అక్రమాలతో సాగిందని,తాము అధికారంలోకి వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు.. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా మార్చివేసిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు, పద్ధతులు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని, సమగ్ర ఇటింటి కుటుంబ సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి పేర్లను పంచాయతీ గ్రామ సభలలో చదివి ఆ లిస్టులను ఆన్లైన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సర్వే ప్రకారం నిరు పేదలైన వారికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకుండా గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకొని ఎమ్మెల్యే, ఇన్ చార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేస్తున్నారని విమర్శించారు. న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎమ్మార్వో,ఎంపీడీవో కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఇప్పటికే నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారుల లిస్టు ఫైనల్ అయిందని, 2వ, 3వ దశ లిస్టులు కూడా ఫైనల్ అవుతున్నాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించాడని,ఇందిరమ్మ ఇండ్ల





ఎంపికలో భారీగా అవినీతి,పక్షపాతం చోటు చేసుకొంటున్నాయని అన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయటంపై పెద్ద ఎత్తున విమర్శలు, వ్యతిరేక రావటం, కోర్టులు కూడా జోక్యం చేసుకోవటంతో వెనక్కి తగ్గి లాటరీ పద్దతిలో ఇండ్లను ఎంపిక చేసే విధంగా జీవో నెంబర్ 12ను తీసుకొచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్ధతిని కూడా పాటించకుండా ఇష్టానుసారంగా,ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు జరుపుతున్నారని ఆరోపించారు. పార్టీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రజాప్రతినిధుల, అధికార పార్టీ నేతల జోక్యాన్ని నివారించాలని, రేవంత రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రాతిపదికగా నిరుపేదలకు ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ఆమోదం తో కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేసి ఇండ్ల ఎంపిక బాధ్యతను అధికారులకు అప్పగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు,తుడుం వీరభద్రం,నేతకాని రాకేశ్,రామగిరి బిక్షం,ఏపూరి వీరభద్రం, యాకన్న, తోకల వెంకన్న,పూనెం బిక్షం,చింతా వెంకన్న, రామచంద్రుల మురళీ, గుండెబోయిన లింగమల్లు, మెంగు భగవాన్, కొదుమూరి నాగేశ్వరరావు, తేజావత్ శోభన్,భూక్యా రాము,మేకపోతుల నాగేశ్వరరావు, పాయం సమ్మయ్య, గంగారపు బిక్షం,బొల్లం సోమక్క,గండెల పూనేశ్, యాకూబ్ పాష,మేరుగుమల్ల శంకర్,చల్లా క్రిష్ణ, బానోత్ హెూళీ,అవిరె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### యదేచ్ఛగా ఇసుక మాఫియా

# అడ్డుకోని అధికారులు

**: వాసిరెడ్డి కృష్ణారావు**

**ఎన్టీఆర్ బ్యూరో మే16 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం ఇందుగుపల్లి గ్రామంలో అధికార పార్టీ వారి అండదండలతో విచ్చలవిడిగా ఇసుక రవాణా




చేస్తున్నారు.ఇసుక రవాణా వల్ల గ్రామంలో మంచినీటి అందించే బోర్లు నీటి మట్టం తగ్గటం వల్ల బోర్లు ఎండిపోయి 10 గ్రామాలకు నీటి ఎద్దడి ఏర్పడుతుంది. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వారి గోసం వినే నాథుడే లేడు.పలుమార్లు ఈ ఇసుక మాఫియా గురించి కలెక్టర్ కి, ఆర్డీఓ కి తెలియజేసిన పేపర్ల స్టేట్మెంట్ లే తప్ప ఎప్పటిలాగే ఆగని ఈ మాఫియాఎంపీ అండదండలతోటి విచ్చలవిడిగా ఈ ఇసుక రవాణా చేస్తున్నారు ఈ ఇసుక రవాణా ఇలానే కొనసాగితే ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీరు సమస్య ఏర్పడే అవకాశం ఉన్నది.దయచేసి ఇప్పటికైనా అధికారులు, పోలీసు వారు ఇసుక రవాణాన్ని ఆపండి అని విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగ అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు, న్యాయవాది శివరాత్రి పృధ్వి రాజ్, ఎస్టీ సెల్ నాయకులు లాహెూరి బద్దు నాయక్ పాల్గొన్నారు.

### ఈనెల18న చత్రపతి శివాజీ

# డిజిటల్ నాటక ప్రదర్శన

**జగ్గయ్యపేట మే16 సూర్యన్యూస్ :** జగ్గయ్యపేటలో ఈనెల 18వ తారీకు ఆదివారం చత్రపతి శివాజీ మహారాజ్ అద్భుత డిజిటల్ నాటకం పట్టణంలోని కొత్త వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నం వెంగళరావు తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ నిర్మాణ కోర్ కమిటీ ప్రతినిధులు పబ్బతి నరేంద్ర, సంక



భాస్కర్, నోముల రఘు, అల్లి రవిచంద్ర, తూములూరు అశోక్ లతో కలిసి వెంగళరావు విలేకరులతో మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర పెద్దలందరికీ తెలుసునని అన్నారు. ఇప్పుడు ఉన్న తరానికి తెలియాలని ఉద్దేశంతోసంస్కార భారతి అఖిల భారత సంస్థ ఆధ్వర్యంలో అధునాతన టెక్నాలజీతో డిజిటల్ నాటకం సుమారు మూడు లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటుచేసిన సురేష్ శివాజీ మహారాజ్ ప్రదర్శన ఉచితంగా ప్రదర్శింప చేస్తున్నట్లు వివరించారు.సుమారు 70 మంది కళాకారులు ప్రదర్శించే అద్భుతమైన నాటకాన్ని హిందూ కుటుంబీకులు అంతా వచ్చి తిలకించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ


**పులివెందుల మే 16 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ కొనసాగిస్తోందని గ్రామ వార్డు సచివాలయాల్లో కొత్త రేషన్ కార్డులకు



సంబంధించి ఈ ప్రక్రియ కొనసాగుతోందని బీజేపి పట్టణ అధ్యక్షులు వై.నవీన్ తెలిపారు. ఈ క్రమంలో రేషన్ కార్డుల దరఖాస్తుల పురోగతిని ఆన్లైన్లో మనమిత్ర ద్వారా చూసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని కొత్తగా రేషన్ కార్డులు స్మార్ట్ కార్డు రూపంలో ఉచితంగా ఇస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా స్మార్ట్ కార్డులు అందజేస్తామని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌరసరఫరాల శాఖ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరుసద్వినియోగపరుచుకోవాలని కోరారు.

# ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీబీ చైర్మన్

**పులివెందుల టౌన్ మే 16సూర్య న్యూస్** శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని పులివెందుల పట్టణం లోని వారి నివాసం నందు కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా ఇటీవల నియమితులైన బి.సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ రామగోపాల్ రెడ్డి ని పూలమాలవేసి దుశ్శాలవతో సత్కరించారు. అనంతరం త్వరలో కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించబోతున్న బి.సూర్యనారాయణ రెడ్డి ని సత్కరించి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.



### ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు...

# త్వరితగతిన పూర్తి కావాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







**కర్నూలు మే 16సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 17 వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ప్రజా వేదిక, సి క్యాంప్ రైతు బజార్, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర పార్క్ భూమి పూజ కార్యక్రమాలకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏపీ సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజా వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కి సంబంధించి ప్రజల నుండి అర్జీలు తీసుకునేందుకు గాను కౌంటర్ ఏర్పాటు చేయడంతో పాటు బ్యానర్ కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా, డిఆర్డిఎ పిడి లను ఆదేశించారు.స్టేజ్ ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లు, కాన్వాయ్, విఐపి పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర పార్క్ ఏర్పాట్లను పరిశీలిస్తూ పరిసర ప్రాంతాల్లో కిందకి ఉన్న కరెంట్ తీగలను 20 అడుగుల పైకి లేపాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.అనంతరం సి క్యాంప్ రైతు బజార్ లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ షాప్ లు అన్ని మునుపటిలాగే తెరిచి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## రేపు మాచర్లలో తిరంగా యాత్ర

**భారత శౌర్య తిరంగా యాత్రను జయప్రదం చేయండి:ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**మాచర్ల మే 16 సూర్య న్యూస్ :** ఆపరేషన్ సిందూర్ పేరుతో మన దేశ సైన్య శౌర్యపరాక్రమాలను ఘనంగా చాటేందుకు భారత శౌర్య తిరంగా యాత్రను మాచర్ల పట్టణంలోని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానం దరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం ( 18/05/2025 ) నాడు సా యంత్రం 5 గంటలకు పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు యాత్ర సాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శౌర్యపరాక్రమాలు చాటిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలపడంతో పాటు వీర జవాన్లలకు శ్రద్ధాంజలి ఘటించేందుకే తిరంగా యాత్రకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారని ఆయన పేర్కొన్నారు. కావున ఈ యాత్రలో ప్రజలు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలన్నీ పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### రజక సంఘం పట్టణ అధ్యక్షున్ని సన్మానించిన

## మాజీ మున్సిపల్ చైర్పర్సన్

**పెద్దపల్లి మే 16 సూర్య న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి రామ్మూర్తి ఇటీవలే రజక సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులుగా ఎన్నుకోబడినందున, వారిని మాజీ



మున్సిపల్ చైర్పర్సన్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ లు బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి మాట్లాడుతూ..రజక సంఘం పట్టణ అధ్యక్షులుగా రెండు సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని, ఈ కాల పరిమితిలో సమాజంలో మంచి పేరు తీసుకుని రావాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అల్వాల రాజేం దర్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, శ్రీధర్, వెన్నం రవీందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవు

**ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను హెచ్చరించిన డీఈఓ**

**కర్నూలు మే16 సూర్య న్యూస్:** జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని ఇక ఉపేక్షించేది లేదని జిల్లా విద్యాశాఖాధికారి




యస్.శ్యామ్యూల్ పాల్ హెచ్చరిం చారు. ప్రధానంగా విద్యార్థి సంఘాలు మరియు తల్లిదండ్రుల నుండి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నారని ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను అడ్మిషన్ల కొరకు క్యాంపెయినింగ్ చేయించడం వంటి ఫిర్యాదులు అందుతున్నాయని ఈ విషయమై ఇకమీదట ఏ ఫిర్యాదు అందిన తక్షణమే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ప్రకటన సైతం విడుదల చేశారు. ప్రైవేటు ఉపాధ్యాయులు నేరుగా ఫిర్యాదు చేస్తే వారి ఉద్యోగభద్రత ఉండదనే ఉద్దేశ్యంతో ఆయా సంఘాలతో కార్యాలయానికి ఫిర్యాదులు పంపుతున్నారని అంతే కాకుండా పాఠశాలలు తమ ప్రచారం నిమిత్తం ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వంటి విషయాలను సీరియస్ గా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసవిలో పాఠశాలలు నిర్వహించినా అడ్మిషన్ల కొరకు ఉపాధ్యాయులను ఇంటింటికి పంపి ప్రచారం చేయించినా పాఠశాలలు ప్రచారం నిమిత్తం ఫ్లెక్సీలు అడ్వర్టైజ్మెంట్లు చేసినా పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సిలబస్ మాత్రమే అమలు చేయాలని, ఇష్టానుసారంగా పోటీ తత్వం పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తే ఆయా పాఠశాలలపై ఉక్కుపాదం మోపి అనుమతులు రద్దు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా 22% ప్రైవేట్ పాఠశాలలు ఆన్లైన్లో మార్పులను నమోదు చేయలేదని అలాగే ఫారం -1 అప్లోడ్ చేయలేదని 17.05.2025 సాయంత్రం 5.00 గంటలలోపు మార్పు నమోదు చేయడం అలాగే ఫార్మ్ -1 అప్లోడ్ చేయడం పూర్తవ్వాలని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలకు మండల విద్యాధికారులు, డివిజనల్ ఉప విద్యాధికారులు సందర్శన లేదా తనిఖీ నిమిత్తం వచ్చినప్పుడు అడిగిన సమాచారాన్ని వెంటనే అందించాలని, సదరు విషయాలపై అన్ని యాజమాన్యాలు దృష్టి సారించి ప్రభుత్వ నిబంధనలను పాటించి నిబంధనలకు అనుగుణంగా పై ఆదేశాలను అమలు పరచాలని నిర్లక్ష్యం వహించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

### ఆర్మీ జవాన్ మురళి నాయక్ కుటుంబానికి రూ.25 లక్షల రూపాయలు

## ఆర్థిక సాయం అందజేసిన వైసిపి

**వైసిపి అధినేత వైయస్ జగన్ మోహన్ ఆర్థిక సాయం**

**గోరంట్ల మే 16 సూర్య న్యూస్** భరతమాత సేవలో తన ప్రాణాలు ధారబోసి, అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ అని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు,




శుక్రవారం గోరంట్ల మండలం లోని గడ్డం తాండ పంచాయతీ కల్లి తండాకు చెందిన అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది, మాజీ ముఖ్య మంత్రి, అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇటీవల జవాన్ కు నివాళులు అర్పించి, తల్లి జ్యోతి బాయి తండ్రి శ్రీరామ్ నాయక్ కు పరామర్శించి, 25 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు, ఈ సందర్భంగా మురళి నాయక్ నివాసంలో తల్లితండ్రులు జ్యోతిబాయి ,శ్రీరామ్ నాయక్ కి చెక్‌ను వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ , మరియు పెనుకొండ నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, చేతుల మీదుగా చెక్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాసుదేవ నాయక్, మండల కన్వీనర్ వీరనారాయణ రెడ్డి, టౌన్ కన్వీనర్ మేదర శంకర, సీనియర్ నాయకుడు పోతుల రామకృష్ణారెడ్డి, జడ్పిటిసి పాలే జయ రామ్ నాయక్, ఎంపీటీసీ గుంత పల్లి ఓబుల రెడ్డి, రఘురామిరెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు గంపల వెంకట రమణారెడ్డి ,బూదిలి సర్పంచ్ ఆంజనేయులు, గౌని వారి పల్లి సర్పంచ్ ఆది నారాయణ, పులేరు ఉపసర్పంచ్ శ్రీనివాసులు, కమ్మలవాండ్లపల్లి వెంకటేష్, రవి, పులేరు పంచాయతీ కన్వీనర్ ప్రతాప్ సింగ్, సాయి రామిరెడ్డి, పులేరు వెంకటేష్ ,రాజారెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి వీర జవాన్ మురళీ నాయక్ తల్లి తండ్రి శ్రీరామ్ నాయక్ జ్యోతిబాయిలు కృతజ్ఞతలు తెలిపారు.

### బీట్ ది హీట్ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో...

## అందర్నీ భాగస్వాములను చేయండి

**టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 16 సూర్య న్యూస్:** ఈనెల 17వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఈ మాసం "బీట్ ది హీట్" (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నుండి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ పటిష్ట అమలుపై జిల్లాధికారులు, సంబంధిత మండల అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా "బీట్ ది హీట్" (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి మాసం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను, థీమ్ లో పేర్కొన్న అంశాలను ప్రతి కార్యాలయంలో గోడకు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జనవరి మాసంలో నూతన సంవత్సర క్లీన్ స్టార్ట్, ఫిబ్రవరి మాసంలో సోర్స్-రిసోర్స్, మార్చి మాసంలో "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం - పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం", ఏప్రిల్ మాసంలో ఈ-చెక్ కార్యక్రమాల ద్వారా పరిశుభ్రత చర్యలు చేపట్టామన్నారు. ఈ మే మాసంలో "బీట్ ది హీట్" (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములై ప్రభుత్వం జారీ చేసిన ప్రతిజ్ఞను ప్రజలందరి చేత చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేడి ప్రభావాలను తగ్గించడానికి ట్రాఫిక్ కూడళ్లు, మార్కెట్లు, బస్ స్టాప్‌లు, మతపరమైన ప్రదేశాలు, ఇతర పబ్లిక్ కాంగ్రిగేషన్ పాయింట్‌ల వద్ద షేడెడ్ నెట్‌లను ఏర్పాటు చేసేందుకు



చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భవనం వేడిని తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి రూఫ్‌టాప్ గార్డెనింగ్, ప్లాంటేషన్ కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు. ఇండోర్ ఉష్ణోగ్రతలను తగ్గించడానికి ప్రభుత్వ కార్యాలయాలు, గృహాల పైకప్పులపై సోలార్-రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్‌లు వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నీటి సంరక్షణ కోసం పాఠశాలలు, కార్యాలయాలు మరియు ప్రభుత్వ భవనాలలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ల వెంబడి, పాఠశాల ప్రాంగణాలు, ఉద్యానవనాలు, బహిరంగ ప్రదేశాలలో చెట్ల పెంపకం డ్రైవ్‌లను నిర్వహించాలన్నారు. సీనియర్ సిటిజన్లు, పిల్లలు మరియు బహిరంగ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించి, హీట్ స్ట్రోక్‌ల నివారణ మరియు ప్రథమ చికిత్సలపై అవగాహన కల్పించాలన్నారు. జంక్షన్లు, ఉద్యానవనాలు, ఆలయ పరిసరాలలో పక్షులు మరియు విచ్చలవిడి జంతువుల కోసం నీటితో నింపిన మట్టి గిన్నెలను ఏర్పాటు చేయాలన్నారు. వేడిని తగ్గించడం, పారిశుధ్యం మరియు ప్రజా సంక్షేమంలో నిమగ్నమై ఉన్న ఫ్రంట్‌లైన్ కార్మికులు, వాలంటీర్లు, %ూఎ+%లు మరియు %చీ+ూ%లు అందించిన సహకారాలను గుర్తించి బహుమతులను అందజేయాలన్నారు. పునరుత్పాదక శక్తి, వ్యర్థాల నిర్వహణ, వాతావరణంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దీర్ఘకాలిక పర్యావరణ స్పృహను పెంపొందించడానికి ఉపశమనాన్ని కలగజేయలన్నారు. ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీల కోసం ఎకో-కూల్ రూఫ్ టెక్నాలజీల వినియోగంతో పాటు సమ్మర్ డ్రైవ్‌లలో పబ్లిక్, ఇన్‌స్టిట్యూషనల్ ఈవెంట్‌లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించి, పునర్వినియోగ బాటిళ్లను ప్రోత్సహించాలన్నారు. పిల్లలలో వాతావరణ అవగాహన కలిగించడానికి "బీట్ ది హీట్" థీమ్‌పై పాఠశాల పోటీలు (డ్రాయింగ్, పోస్టర్-మేకింగ్, వ్యాసాలు) నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ మరియు గృహ స్థాయిలలో స్వయంగా చేసే పద్ధతులతో సహా నీటి సంరక్షణ అవగాహన ప్రచారాలను ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, ఆటోలు మరియు వాట్సాప్ ల ద్వారా హీట్‌వేవ్ అవేర్‌నెస్ పోస్టర్‌లు మరియు ఆడియో సందేశాలను ప్రచారం చేయాలన్నారు. ట్యాంకులను రీఫిల్ చేయడం, షేడెడ్ ఎన్‌క్లోజర్‌లను నిర్ధారించడం మరియు వాటి పరిస్థితిని పర్యవేక్షించడానికి పశువైద్య బృందాలను చేర్చడం ద్వారా గ్రామీణ మరియు పెరి-అర్బన్ ప్రాంతాలలో పశువుల కోసం నీరు ఉండేలా చూడాలన్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న వారికి

## వసుధ చేయూత

**భద్రాచలం మే 16సూర్య న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న భద్రాచలం కు చెందిన ఇరువురు మహిళలకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూతను అందించింది. అలవాల





విజయ, ఎస్ మమత లకు వసుధ ఫౌండేషన్ రూ పదివేల చొప్పున ఆర్థిక సహాయాన్ని భద్రాద్రి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి చేతుల మీదుగా శు క్రవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఇరువురు తమకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ను ఆశ్రయించగా సానుకూలంగా స్పందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామ రాజు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు కు సూచించారు. ఈ క్రమంలో విజయ, మమతలకు దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేదలకు విద్యా వైద్య అవసరాల కోసం వసుధ ఫౌండేషన్ అందిస్తున్న చేయూత ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో సైతం వసుధ సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు పాల్గొన్నారు.


### విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసిన

## మీనుంగ వెంకటేష్

**పామిడి మే 16 సూర్య న్యూస్** గుంతకల్ నియోజకవర్గం పెనకచర్ల డ్యామ్ ఉత్తర కాలువ ఉపాధ్యక్షు మీనుగా వెంకటేష్ మంత్రివర్యులు నారా లోకేష్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఉపాధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ పామిడి మండలంలోని కొట్టాల చెరువు హెచ్ ఎల్ సి కెనాల్ కింద ఆధునీకరించాలని 11% డ% 12 తూము మధ్యలో ఒక కొత్త తూము ఏర్పాటు చేసి ఆ చెరువు నింపాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆ చెరువు నింపడం వలన కొట్టాల కాలాపురం కొండాపురం పొగరు నీలూరు తదితర గ్రామాలన్నీ తాగునీరు సాగునీరు అందించిన వాళ్ళము అవుతాము గుంటకల్ ఎమ్మెల్యే గౌరవనీయులైన గుమ్మనూరు జయరాం మరియు పామిడి మండలం ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలతో మంత్రివర్యులను కలవడం జరిగింది ఎందుకంటే మనం నమ్మి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుమ్మనూరు జయరాములు ఎమ్మెల్యేగా గెలిపించిన చరిత్ర నియోజకవర్గం అన్నారు అనంతరం విద్యాశాఖ మంత్రి మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి ఇరిగేషన్ మంత్రికి రెఫర్ చేస్తాను కచ్చితంగా ఆధునీకరణ చేస్తామని హామి ఇచ్చారు.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన నిమ్మల శ్రీధర్

**గోరంట్ల మే 16 సూర్య న్యూస్:** కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు రాష్ట్ర బిసి సంక్షేమ %డ% చేనేత జౌళిశాఖ మంత్రి సవితమ్మ ని %డ% అనంతపురం శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర రావు ని మర్యాద పూర్వకంగా గోరంట్ల మండల టీడీపీ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ మరియు మాజీ సర్పంచ్ నరేష్ %డ% మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఉత్తమ్ రెడ్డి, తదీతరులు కలిశారు. అలాగే టీడీపీ నాయకులను నారా లోకేష్ పలకరించారు.




## ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం లాంటిది

**ఇందిరమ్మ మోడల్ గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు మే 16 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పూరీ గుడిసెలో ఉండే వారికి వరం లాంటిదని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ గృహాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు అధికారులు పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అట్టడుగున్న పేదవారికి సొంత ఇంటి కల నెరవేర్చడానికి 4.50 వేల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంకల్పించి ఈ మధ్య జరిగిన బడ్జెట్లో రూ.22 వేల 5వందల కోట్లు నిధులు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలోని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సర్వే చేస్తున్నారన్నారు. ఈ సర్వే కూడా తుది దశకు వచ్చిందని వాటిని కూడా త్వరలో మొదలు పెడతామని తెలియజేశారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా





పేదలకు ఇచ్చే ఇండ్లకు రూ.5 లక్షలు కేటాయించలేదన్నారు. ఈ ఘనత తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. ఇందిరమ్మ ఇండ్ల కు ఎంపికైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను సుందరంగా సకాలంలో పూర్తి చేసుకోవాలని కోరారు. ఎక్కువ కాలం మన్నిక ఉండే విధంగా నాణ్యత ప్రమాణాలతో ఇండ్లను నిర్మించే విధంగా సంబంధించిన అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు, తహశీల్దార్ మేకల ఇమ్మానియేలు, ఎంపీఓ కర్నాటి వెంకటేశ్వరరావు, మిషన్ భగీరథ డిఈ బ్రహ్మ దేవ్, పంచాయితీ రాజ్ డిఈ పర్షియా నాయక్, ఏఈ రామారావు, ఇందిరమ్మ హౌసింగ్ ఏఈలు సత్యనారాయణ, వినీత, ఇతర శాఖల సిబ్బంది, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పిరినాకి నవీన్, శివసైదులు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 17 మే, 2025

### దోమల నియంత్రణ,పరిసరాల శుభ్రతతో
# వ్యాధులను నివారించవచ్చు

- పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్

**హొళగుంద మే 16 సూర్య న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలను నియంత్రణ చేస్తే వ్యాధులను నివారించవచ్చునని మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ



రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఈ జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పంచాయతీ సర్పంచ్ చలువది రంగమ్మ అధ్యక్షతన పలు కాలనీలలో పరిశుభ్రం పరిసరాల శుభ్రత దోమల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ హొళగుంద నందు కోటా వీధి,ఈబీసీ కాలనీ, దిడ్డి కాలనీ, బీసీ కాలనీ, రాజా నగర్ కాలనీ, ఇందిరా నగర్ కాలనీ తో పాటు పలు కాలనీలలో ఇప్పటికే పారిశుద్ధ్యపు కార్మికుల చేత ప్రత్యేకంగా ప్రతిరోజు స్వచ్ఛభారత్ లో భాగంగా కాలనీలలో పర్యటించి చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఎలక్ట్రానిక్ వేస్టేజ్ పరికరాలను సైతం ఇంటి పరిసరాలు చుట్టూ పడవేయకుండా ప్రత్యేక సమయంలో వచ్చే వాహనానికి వాటిని అందించాలని దీనిపై ముమ్మరంగా ప్రచారం చేస్తూ ప్రజలకు ఆరోగ్యం శుభ్రత గూర్చి వివరిస్తున్నామన్నారు. అంతేకాకుండా చెత్త నుండి సంపద కేంద్రంలో తడి చెత్త పొడి చెత్త ద్వారా సహజమైన కృత్రిమ ఎరువును ఏ విధంగా తయారు చేస్తున్నామో వివరించారు. అలాగే ప్రజలు తమ ఇంటి చుట్టూ శుభ్రతను పాటించి దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. దోమల వల్ల డెంగ్యూ మలేరియా కలరా లాంటి వ్యాధులు వ్యాపిస్తాయని వాటి నుండి ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలంటే ఖచ్చితంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తగు ఆరోగ్య సూచనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు చలవాది పంపాపతి పారిశుద్ధ్యపు కార్మికులు ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ పై ప్రజలకు అవగాహన

**సీతారామపురం మే 16 సూర్య న్యూస్** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సీతారామపురం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సిబ్బంది అవగాహన




ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లో చేయి చేయి కలుపుధాం -డెంగీ వ్యాధిని అరికడదాం, దోమల పెరుగుదలను అరికడదాం-ఆరోగ్యాన్ని కాపాడుదాం ప్రతి శుక్రవారం డ్రై డే ని పాటిద్దాం -ఆరోగ్యంగా జీవిద్దాం అనే నినాధాలు చేశారు. డెంగీ జ్వరము ఏడీస్ ఈజీప్ట్ దోమల ద్వారా వస్తుందని ఈ దోమలు పగలే కుడతాయని, ఈ దోమల గుడ్ల లోపల ఈ వైరస్ ఉంటుందన్నారు.అందువలన ప్రతి ఒక్కరు వారి ఇళ్లలో ప్రతి శుక్రవారము ఫ్రై డే డ్రై డే పాటించి నిలువ వుండే నీరు శుభ్రముగా పారబోసి తోట్లు పాత్రలు ఎండబెట్టి మరలా నీళ్లు పట్టుకోవాలన్నారు. జ్వరము వచ్చిన వెంటనే పీహెచ్సీ కు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ల్యాబ్ టెక్నషియన్ల టైమ్ స్కేల్ వర్తింప చేయడంపై
# మంత్రి నారా లోకేష్ హామీ


**అనంతపురం మే 16సూర్య న్యూస్:** రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ లో పనిచేస్తున్న 166 మంది ల్యాబ్ టెక్నీషియన్ల టైం స్కేల్ వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర




విద్య మరియు ఐ టి.శాఖ మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. గురువారం నాడు గుత్తి సమీపంలో ఒక కాలేజీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్న సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా పశు సమర్ధక శాఖ లో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు తమకు టైం స్కేల్ వర్తింప చేయాలని వినతి పత్రం ఇచ్చారు.గత 5 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్ పై పశు సంవర్ధక శాఖలో 17,500 రూ॥ వేతనంతో పని చేస్తున్నామని, 2 సంవత్సరాల తరువాత జి.వో.నెం.5 ప్రకారం ల్యాబ్ టెక్నషియన్లకు టైమ్ – స్కేల్ 32,670/- రూ,వర్తింప చేసిందని, 2 వ సంవత్సరం గడిచిన తరువాత ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకున్నా టైం స్కేల్ తీసి వేసి కాంట్రాక్ట్ నియామకం సమయంలో ఇచ్చిన 17500/- రూ లు మాత్రమే మరి ఇస్తున్నారని వారు తెలిపారు. అదే జీవో ప్రకారం వైద్య శాఖలో పనిచేస్తున్న ల్యాబ్ – టెక్నీషియన్లకు టైం స్కేల్ ఇస్తూనే వున్నారని,కానీ పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లకు వేతనం పెంచాలే కాని తగ్గించడం ఎక్కడ లేదని మంత్రి వద్ద వారు వాపోయారు.చాలి చాలని వేతనంతో రోజు బస్ చార్జీలు పోగా మిగతా మొత్తం లో సంసారాలు నెట్టుకు రావడం కష్టతరంగా మారిందని వారు మంత్రి వద్ద బాధపడ్డారు.మూడు సంవత్సరాలుగా టైం స్కేల్ విషయమే అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన వారు పట్టించుకోగపోగా మా బ్రతుకులు దుర్భరమయ్యాయని వారు మంత్రతో విన్నవించారు. ఈ విషయం పరిశీలించి మీకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఉమ్మడి అనంతపురం జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు టీ.నాగవేణి, కె.గుల్షాద్ బేగం,ప్రసన్న తదితరులు వున్నారు.

### బస్సుల సర్వీసులు ప్రారంభించిన
# మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**చౌడేపల్లి మే 16 సూర్య న్యూస్ :** మండలంలోని కాటిపేరి పంచాయితీ అగస్తిగానీపల్లిలో నూతనంగా పుంగనూరు డిపో నుండి పుంగనూరు నుండి కుప్పం, పుంగనూరు నుండి



తిరుపతి వయా భాకరాపేట రూట్ బస్సుల సర్వీసులు ప్రారంభించిన మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి, లక్ష్మణ పతిరాజు, తాహశిల్దార్ హనుమంతు, ఎంపీడీవో లీలావతి, ఏవో జ్యోతమ్మ ఐసిడి సూపర్వైజర్ సులోచన, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్, రెడ్డి ప్రసాద్, మాధవరెడ్డి, సి.వి.రెడ్డి, సుసేల్ బాషా, ముత్యాల హరి, నాగరాజు రెడ్డి, మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకున్న సభ్యులకు ఐడి కార్డుల పంపిణీ

### ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ సమన్వయకర్త మల్లయ్య

**ఆళ్లగడ్డ మే 16 సూర్య న్యూస్** జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు చేసిన వాలంటీర్లకు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఐడి కార్డులు కిట్లను అందజేసిన ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మల్లయ్య అనంతరమైన మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జన సైనికులకు ప్రమాద రూపంలో గాయపడిన 50వేల రూపాయల బీమా ప్రమాదంలో మరణించిన వారికి 5 లక్షల రూపాయల భీమను పవన్ కళ్యాణ్ గారు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు 2025 సంవత్సరం గాను జూన్ నెలలో సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కనుక అభిమానులు జనసేన కార్యకర్తలు జనసేన పార్టీ సభ్యుడిగా చేరి జనసేన పార్టీ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా తెలియజేశారు ఆళ్లగడ్డ నియోజకవర్గం లో జనసేన పార్టీ క్రిఎస్సీల సభ్యత్వం తీసుకొని మరణించిన ఐదు మంది జనసేన కార్యకర్తల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల చొప్పున భీమను వారి కుటుంబ సభ్యులకు అందించడం






జరిగిందని తెలియజేశారు 2024 సంవత్సరంకు గాను సభ్యత్వలలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవడానికి కృషిచేసిన వాలంటీర్లకు సభ్యత్వం తీసుకున్న క్రియాశీల సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడ్వకేట్ చిన్నమ్మ, దాసం చెట్టి వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, భూమా మహేశ్వర్ రెడ్డి, బ్రహ్మేంద్ర కుమార్, కోటి రాజారాం, రమణ చారి, చైతన్య, కేశవ గురువు, సుబ్బయ్య, పరుగ్, భాష, బండి సుబ్బయ్య, ఆకుల సురేంద్ర, ప్రతాప్, రామయ్య, మైలార్ శ్రీను, మహమ్మద్, రఫీ, దవనం నరసింహ, లోకేష్ గౌడ్, సుధాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### భారత దేశం కోసం
# ఎల్లప్పుడు తోడుగా మైనారిటీలు

### ఏపీ స్టేట్ హజ్ కమిటీ పెద్దలు

**పులివెందుల మే 16 సూర్య న్యూస్** విజయవాడ ఎంజీ రోడ్డు నందు గల మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా




పాల్గొన్న ఆపరేషన్ సింధూర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ చైర్మన్ షేక్. హస్సన్ భాషా, స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా, రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి ధర్షిత్ పాల్గొన్నారు. దేశం మొత్తం భారత సైన్యానికి తోడుగా ఉంటుందని దేశ భక్తి పాటలు, ఆటలతో ప్రజలు చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం హజ్ కమిటీ పెద్దలు మాట్లాడుతూ సైనికులకు దేశం ఎప్పుడు అండగా ఉంటుందని అలాగే భారత దేశం కోసం మైనారిటీలం మేము కూడా ఎల్లప్పుడు తోడుగా ఉంటాం జై హిందూస్తాన్, జై జై హిందూస్తాన్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సభ్యులు సయ్యద్. మోహిబ్, ఫజుల్ రహమాన్, షేక్. సమద్ తదితరులు పాల్గొన్నారు.

### సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద
# భారీ అన్నదాన కార్యక్రమం

### హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట మే 16 సూర్య న్యూస్:** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద కొలువై ఉన్న శ్రీ సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమం





నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏట వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజులు ఉత్సవాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఆలయ కమిటీ సభ్యులు ముమ్మిడివరపు లలిత బాబులు తెలిపారు. ఈ ఆలయం వద్ద పౌర్ణమి సందర్భంగా ఇప్పటి వరకు 55 పౌర్ణమిలు దిగ్విజయం గా పూర్తి చేసాము. గత 7 సంవత్సరాల నుంచి ఈ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ల ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీవన మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, రేఖ బుల్లి రాజు, బస్వా చినబాబు, భూపాలపట్నం ప్రసాద్, మండపాక అప్పన్న దొర, రాయి సాయి,అమ్మ వారి ప్రసాదాన్ని స్వీకరించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### డెంగ్యూ వ్యాధిపై...
# ప్రజలకు అవగాహన

### ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి


**ధర్మవరం మే 16 సూర్య న్యూస్** ప్రపంచ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ధర్మవరం పట్టణ ప్రజలకు ర్యాలీ రూపంలో అవగాహన ను ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీ నిర్వహణలో డెంగ్యూ వ్యాధి – దాని నివారణ పై పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డెంగీ జ్వరం అనేది ఎడిష్ ఈజీ ప్టై అను దోమ కుట్టడం వలన డెంగ్యూ, చికెన్ యూనియన్



వ్యాధులు వస్తాయని తెలిపారు. ఇటువంటి దోమలు ఇంటి పరిసరాలలోని చిన్నచిన్న నీటి నిల్వలలో అనగా తొట్టెలు, నీటి డ్ర మ్ములు, వర్షపు టైర్లు, వర్షం నీటి నిల్వ ఉన్న ప్లాస్టిక్ డబ్బాలు లలో ఉంటాయని తెలిపారు. ఆడ అనాఫిలస్ దోమలు రోజు మార్చి రోజు 150 గుడ్లను పెడతాయని అవి పగిలి చిన్నచిన్న గా నీటిలో కనిపించే లార్వాలుగా ఉంటాయని తెలిపారు. ప్రజలందరూ దోమల వ్యాప్తి అరికట్టడం అందరి బాధ్యత అని తెలిపారు. ఇంటి పరిసరాలు చెత్తాచెదారంతో ఉండరాదని, వర్షపు నీరు నిల్వ ఉండరాదని, మురికి నీటిలో వారానికి ఒకసారి కిరోసిన్ లేదా ఇంజన్ ఆయిల్ చెల్లాలని తెలిపారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే పాటించాలని, దోమల బెడద నుండి రక్షణ పొందుటకు దోమతెరలు వాడాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ.. డాక్టర్ సెల్వియా సల్మాన్, డాక్టర్ చెన్నారెడ్డి, బీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ నాయక్, డాక్టర్ శ్రావణి, సబ్ యూనిట్ మలేరియా అధికారి జయరాం నాయక్ తో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ,సి ఓ డబ్లు వారు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన...
# మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి


**పామిడి మే 16 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండూరు జగన్మోహన్ రెడ్డి కుమారుని పెళ్లికి రావాలని ఆహ్వానించారు అందులో భాగంగానే శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కత్రిమల చెన్నకే శవరెడ్డి వధూవరులను ఆశీర్వదిం చారు జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు నాయకులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు





అనంతరం మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ధన్యవాదాలు ఎం దుకు ఇక్కడ రావడం నా బాధ్యత మనమందరం ఒకే కుటుంబ సభ్యులమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సూరి, నరసింహ, కాసిం, సల్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

### వాహనదారులకు తీవ్ర గాయాలు...హుటాహుటిన ఏరియా హాస్పిటల్ కు తరలింపు









**మణుగూరు మే 16 సూర్య న్యూస్:** ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. ప్రత్యక్షంగా చూసిన వారు తెలిపిన వివరాల ప్రకారం అశ్వాపురం వైపు నుండి %ూా16జూ%0278 గల స్కోడా కారు, హీరో హెచ్ఎఫ్ డీలక్స్ %ూ2ఔూ%1722 గల ద్విచక్ర వాహనం మణుగూరు వైపు వస్తున్నారు. ముందుగా వస్తున్న ద్విచక్ర వాహన దారులు గుట్టమల్లారం లోని కేసీఆర్ నగర్ వెళ్లే రహదారి వైపు సడన్ గా మలుపు తిరగడంతో వెనుకబడి వస్తున్న కారు డ్రైవర్ బైక్ ను ఎక్కడ ఢీ కొంటుదేమోననీ కుడి వైపుకు పోనియడంతో కారు బైక్ ను ఢీ కొంటూ చెట్టును ఢీ కొట్టింది. కారులో ఎయిర్ బెలూన్ ఓపెన్ అవ్వడంతో కారు లో ప్రయాణించిన వారు స్వల్ప గాయాలతో బయటపడి ఊపిరి పీల్చుకున్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే మణుగూరు ఏరియా హాస్పిటల్ కు తరలించడంతో వైద్యులు చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా హాస్పిటల్ కు తరలించారు. గాయపడిన ద్విచక్ర వాహనదారులు ఇర్ప రాములు, లక్ష్మణ్ అశ్వాపురం మండలంలోని పావనపల్లి గ్రామస్థులగా గుర్తించారు.

### పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించిన
# మంత్రి మండపల్లి

**చౌడేపల్లి మే 16 సూర్య న్యూస్ :** మండలంలోని కాటిపేరి పంచాయతీలో 58 ఎకరాల్లో రు. 2.74 కోట్లతో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనాలు ఏర్పాటు చేశారు. వీటిని జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్, కలెక్టర్ సుమిత్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జ్ తెలుగు దేశం పార్టీ చల్ల



రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి, లక్ష్మణ రాజు(పతిరాజు), శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్డీవో భవాని,తాహశిల్దార్ హనుమంతు, ఎంపీడీవో లీలా మాధవి,, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు అర్బన్ హెల్త్ సెంటర్ నందు...

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం

**పులివెందుల టౌన్ మే 16సూర్య న్యూస్** స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమములో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు వేడిని ఎదుర్కోవడం (బీట్ ది హీట్)



కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 10.00 గం.లకు భాకరాపురం నందు గల అర్బన్ హెల్త్ సెంటర్ నందు ప్రతిజ్ఞ, మొక్కలు నాటు కార్యక్రమము, మానవ హారము, మాస్ స్వీపింగ్, మున్సిపల్ చైర్మన్ డా.వి.వరప్రసాద్ చే నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ రాముడు తెలిపారు. అనంతరం అవగాహన కార్యక్రమములో భాగంగా ర్యాలీ నిర్వహించబడునని. కావున సదరు కార్యక్రమము నందు పుర ప్రముఖులు, పుర ప్రజలు పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

### ఘనంగా కువైట్ లో జిల్లా సీనియర్ నేత దుర్గాప్రసాద్

## పుట్టినరోజు వేడుకలు

**రైల్వే కోడూరు 16 సూర్య న్యూస్:** రాజంపేట నియోజకవర్గ టిడిపి పరిశీలకులు,కడప జిల్లా సీనియర్ టిడిపి నేత,ప్రముఖ వ్యాపారవేత్త సుధా దుర్గ ప్రసాద్ పుట్టినరోజు



వేడుకలను గల్ఫ్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ కుదరవల్లి సుధాకర్ అధ్యక్షతన కువైట్ ఎన్ ఆర్ ఐ టీడీపీ కంచన రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో కువైట్ దేశంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గల్ఫ్ జనసేన కన్వీనర్ కంచన శ్రీకాంత్ మరియు కువైట్ ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు కార్యకర్తలు,మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ డెంగీ దినోత్సవం

**చౌడేపల్లి మే 16 సూర్య న్యూస్ :** మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో దిగువ పల్లి, వెంగళపల్లి లో ప్రతిజ్ఞ, ర్యాలీ మరియు సమావేశం జరిగింది. వైద్యాధికారి






మాట్లాడుతూ ఆడ ఏడీస్ ఈజిప్టియ్ దోమకాటు వలన డెంగీ జ్వరం కలుగుతుందని తెలిపారు.జ్వరం,ఒంటి మీద దద్దుర్లు ఉన్న వాళ్ళు తప్పక డెంగీ పరీక్ష చేసుకోవాలని అన్నారు.నిల్వ ఉన్న నీటిలో దోమలు వాలి గుడ్లుపెడతాయి. మూడు రోజుల్లో తోక పురుగులు (లార్వా) వస్తాయి.7 రోజుల్లో దోమలు అవుతాయి. కాబట్టి వారానికి ఒక రోజు నీరు నిల్వ ఉన్న తొట్టెలు, బిందెలు, పాత్రాలన్నీ కాలీ చేయాలి. ఫ్రైడే డ్రై డే పాటించాలి.మురుగు నీరు లేకుండా చూసుకోవాలని తెలిపారు.ఇంటిలోకి దోమలు రాకుండా కిటికీలకు మెష్ వేయించాలి. సాయంత్రం వేపాకు పొగ వేసుకోవాలి.దోమతెరలు, అల్ అవుట్ జెట్ లిక్విడ్, ఓడోమోస్ క్రీం లు వాడాలి.పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.డెంగీ జ్వరంలో నాలుగు స్టేజీలు ఉంటాయి. మూడు, నాలుగో స్టేజిలు ప్రాణంతకం.మెదడులో కూడా రక్తస్రావం కావొచ్చని తెలిపారు.అన్ని ప్రభత్వ ఆసుపత్రులలో డెంగీ పరీక్షలు మరియు మందులు ఉచితం.ప్లేటిలెట్ కణాలు 1,50,000 కంటే తక్కువ ఉంటాయి.జ్వరం తీవ్రతసూచీగాఉంటాయి.చికిత్స కంటే నివారణ మంచిదని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్,యం. పి హెచ్. ఈ. ఓ హరినాథ్,సూపర్ వైసర్లు బహవుద్దీన్, జమున,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశైలంలో గ్రామ సచివాలయం

## సిబ్బంది నిర్లక్ష్యం..!

**సచివాలయ కార్యాలయనికి తాళం వేసిన సిబ్బంది**



**శ్రీశైలం(దేవస్థానం) మే 16 సూర్య న్యూస్** శ్రీశైలం దేవస్థానంలోని గ్రామ సచివాలయము -4 సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం దాదాపు రెండు గంటల నుండి నాలుగు గంటల మధ్యలో సచివాలయ కార్యాలయనికి తాళం వేసిన వైనం చోటుచేసుకుంది.సిబ్బంది అందుబాటులో లేరని స్థానికులు వివిధ పనుల నిమిత్తం వచ్చిన లబ్ధిదారులు చర్చించుకుంటున్నారు.సాధారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉండాలి. సిబ్బంది నిర్లక్ష్యం వలన వివిధ పనుల నిమిత్తము సచివాలయమునకు వచ్చిన లబ్ధిదారులు, అర్జీదారులు వెను తిరిగి వెళుతున్నారని స్థానికుల వాదనగా వినిపిస్తుంది. సంబంధిత అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి సామాన్య ప్రజలకు సేవలు అందించే విధంగా ఉండాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### ల్యాబ్ టెక్నషియన్ల టైమ్ స్కేల్ వర్తింప చేయడంపై

## మంత్రి నారా లోకేష్ హామీ...

**ఉమ్మడి అనంతపురం జిల్లా :** రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ లో పనిచేస్తున్న 166 మంది ల్యాబ్ టెక్నీషియన్ల టైం స్కేల్ వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య మరియు ఐ టి.శాఖ మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. గురు వారం నాడు గుత్తి సమీపంలో ఒక కాలేజీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్న సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా పశు సమర్థక శాఖ లో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు తమకు టైం స్కేల్ వర్తింప చేయాలని వినతి పత్రం ఇచ్చారు.గత 5 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్ పై పశు సంవర్ధక శాఖలో 17,500 రూ.ఎం వేతనంతో పని చేస్తున్నామని, 2 సంవత్సరాల తరువాత జి.వో.నెం.5 ప్రకారం ల్యాబ్ టెక్నషియన్లకు టైమ్ - స్కేల్ 32,670/- రూ,వర్తింప చేసిందని, 2 వ సంవత్సరం గడిచిన తరువాత ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకున్నా టైం స్కేల్ తీసి వేసి కాంట్రాక్ట్ నియామకం సమయంలో ఇచ్చిన 17500/- రూ లు మాత్రమే మరి ఇస్తున్నారని వారు తెలిపారు.

### వర్ధంతి సందర్భంగా అభాగ్యులకు...

# అల్పాహారం కార్యక్రమం







**ధర్మవరం మే 16 సూర్య న్యూస్ :** పట్టణంకి చెందిన రజిని ట్రస్టు-రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో కర్నూలు చెందిన యు వభారతి వ్యవస్థాపకులు రాగిమాను రమేష్ 4 వర్ధంతి సంద ర్భంగా ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీ కులకు 20 మందికి అల్పాహారం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజున మా మిత్రులు కర్నూలు కి చెందిన సమాజ సేవకులు యువభారతి సేవాసమితి వ్యవస్థాపకులు రాగిమాను రమేష్ 4,వర్ధంతి సందర్భంగా అభాగ్యులకు అల్పాహారం అందించ డం జరిగింది ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ,జయ ప్రకాష్, మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచ దం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు జయ ప్రకాష్, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయా లనుకున్నవాళ్లు 9391553146, 97311 35903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, జయ శంకర, కన్నా వెంకటేష్,నాగ రాజు, జయ ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలందుకున్న వైష్ణవి దేవి



**చౌడేపల్లి మే 16 సూర్య న్యూస్ :** మండలం లోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయం లో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ మూలగుట్ట అక్కమ్మ గారి పరుష ఆహ్వానముకు

## అందరూ ఆహ్వానితులే

**బుక్కరాయసముద్రం మే 16 సూర్య న్యూస్** మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ మూలగుట్ల అక్కమ్మ గారి పరుష ఆహ్వానము 22/05/ 2025 గురువారం సాయంత్రం





6-00 లకు బుక్కపట్నం చెరుకు, సూలేపల్లి యలవగం పలు మెరవణి జరుగును వైశాఖ బహుశ ఏకాదశి 23-05-2025వ తేది శుక్రవారం ఉదయం 6-00 గం?లకు జల్దిపూజ కార్యక్రమము జరుగు ను మరియు ఉదయం 11-00 గంలకు అన్నదాన కార్యక్రమ ము నిర్వహిస్తారు. కందుకూరు ఓబులేసుస్వామి, జంగాలపల్లి వెంకటరమణస్వామి ఈ పరుషకు ఆహ్వానితులు శ్రీశ్రీశ్రీ అక్కమ్మగార్ల రాజనాలు కుంకాల ఆట నెమలికుంచ అదేది జరగను అదేవిధంగా సాయంత్రం 5-00 గం ల నుండి ఊరియందు మెరవణి జరుగును అక్కమ్మగార్ల కాపులు ఎక్కడున్నాగాని ఈ పరుషకు ఆహ్వానితులుగా భక్తాదులు కాయ కర్పూరం అమ్మవారికి సమర్పించవలసినదిగా కోరుతున్నామనీ ఆలయం పూజారి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాయల నారప్ప కాయల పెద్దక్క ,పూజారి ఓబులేసు, కాయల నాని సాకే గంగన్న, గంగమ్మ పూజారి బి. ఓబులేసు పెద్దమ్మ పూజారి రాజు, డబ్బాలు పోతులయ్య పసులూరు పోతులయ్య పూజారి రమేష్ బాయికొట్టాల పోతులయ్యస్వామి పూజారి ముసలన్న గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### వివాహానికి మంత్రి ని ఆహ్వా నించిన మైనార్టీ నాయకులు



**గోరంట్ల మే 16 సూర్య న్యూస్:** పట్టణంలోని ఎం ఎం ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఈ నెల 25 వ తేదీన పట్టణం లోని టీడీపీ మైనార్టీ నాయకులు నబీ రసూల్ కుమార్తె కు వ్యాపార వేత్త భట్టి మునావర్ కుమారుడికి జరుగుతున్న వివాహానికి మంత్రి ఎస్ సవితమ్మ ను శుక్రవారం ఉదయం పెనుకొండ మంత్రి కార్యాలయంలో కలసి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా మరియు డాక్యుమెంట్ రైటర్ అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండలో రాహుకాల అభిషేకం

**అన్నదానానికి విశేష స్పందన**





**చౌడేపల్లి మే 16 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్ర దాయ పద్ధతిలో నిర్వహించారు. ఉద యాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేకలం కరణ చేసి,విశిష్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులు ,ఆలయ కార్మనిర్వాహణాధికారి,ఉపకమీషనర్ జే.ఏకాంబరం,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అమ్మవారి ఆశిస్సులకోసం వచ్చే భక్తులకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది.ప్రతి వారము అమ్మవారి చే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారని,ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు,విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవనం లో సంప్రదించవచ్చునని,ఇచ్చిన విరాలాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఈ.ఓ మరియు ఉపకమీషనర్ ఏకాంబరం తెలియజేశారు.

### సీతారామపురం లోని పొలాల్లో

## లభ్యమైన మృతదేహం

**సీతారామపురం మే 16 సూర్య న్యూస్** సీతారామపురంలోని వేద గర్భ ం వెనుక బాగానే ఉన్నా పొలాల్లో విగతజీవిగా పడి ఉన్న ఓ మృతదేహం లభ్యం అయింది ఎస్సై జి శివకృష్ణారెడ్డి తెలిపిన వివరాల మేరకు మృతుడు సీతారామపురం మండలంలోని గుండుపల్లి గ్రామానికి



చెందిన నల్లమేకల వెంగయ్య (63) గా గుర్తించామన్నారు.సీతారామపురంలో ఉదయాన్నే అటుగా వాకింగ్ కు వెళ్లిన కొందరు మృతదేహాన్ని గమనించి వెంటనే సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్నామన్నారు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు రెండు రోజుల క్రితం ఇంట్లో వంటకు వాడుకునే ఎండు కట్టెల కోసం అడవికి వెళ్ళాడని తెలిపారన్నారు. కట్టెలు ఏరుకునే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి తలకు బలమైన గాయం తగలడంతో మరణించి ఉంటాడని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమన్నారు.

### మహిళా ఆర్మీ అధికారిని కల్లాల్ సోఫియా ఖురేషిపై...

## బిజెపి మంత్రి చేసిన వ్యాఖ్యలు దేశానికే అవమానకరం

**హొళగుంద మండల కాంగ్రెస్ కన్వీనర్ ఎం. అమానుల్లా**

**బిజెపి మంత్రి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**హొళగుంద మే 16 సూర్య న్యూస్:** బిజెపి ఎంపీ మరియు మంత్రి కూన్వర్ విజయ్ షా భారత ఆర్మీ ముద్దుబిడ్డ కల్నల్ సోఫియా ఖురేషిపై చేసిన ఉద్దేశపూర్వకమైనటువంటి వ్యాఖ్యలు దేశానికే అవమానకరమని ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఎం అమనుల్లా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ నందు కల్నల్ సోఫియా ఖురేషి ఎంతో కీలకంగా వ్యవహరించి దేశ సమగ్రతను మరియు పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడులను ముందే పసిగట్టి మట్టు పెట్టిందని అయితే అలాంటి వీరవనిత పై బిజెపి మంత్రి ఉచిత వ్యాఖ్యలు చేయటం వారి మతతత్వ రాజకీయానికి నిదర్శనం అని అన్నారు. దేశం మొత్తం కల్నల్ సోఫియా ఖురేషి చాకచక్యానికి మరియు ఆమె యుద్ధ సమయంలో తీసుకున్న నిర్ణయాలకు ఫిదా అయి ఆమెను సోషల్ మీడియా మాధ్యమం ద్వారా పొగుడుతూ ఉంటే బిజెపి మంత్రి మాత్రం మహిళా అధికారిణిని నీచంగా అవమానించటం దేశ గౌరవాన్ని కించపరచడమేనని దీన్ని పరిగణనలోకి తీసుకొని ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాకుండా భిన్నత్వంలో ఏకత్వం అన్న మన భారతదేశానికి ఇలాంటి మతతత్వ రాజకీయ చీడపురుగులు దేశాన్ని చిన్నాభిన్నం చేయటానికి చూస్తున్నారని, ప్రస్తుతం వీటన్నిటిని దేశ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలే బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. బిజెపి



ప్రభుత్వం ఇంతవరకు దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని కేవలం హంగు ఆర్భాటాలతోనే పాపం గడుపుతోందని సంక్షేమ పథకాల ఊసే ఇంతవరకు లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ మరియు సంక్షేమ పథకాలతో అటు దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ఇందుకు నిదర్శనం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. అందుకే రాబోయే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సిద్ధమై, రాహుల్ గాంధీ ని ప్రధాని చేసేందుకై పని చేయాలని సూచించారు.

# అంధకారంలో గుండుపల్లి గ్రామం

### విష సర్పాలతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న గ్రామస్తులు

### పట్టించుకోని సంబంధిత అధికారులు



**సీతారామపురం మే16సూర్య న్యూస్:** మండలంలోని గుండుపల్లి గ్రామంలో చీకటి రాజ్యమేలుతుంది. గుండుపల్లి హరిజనవాడలో విద్యుత్ స్తంభాలు ఉన్నప్పటికీ వెలుతురు లేక చీకట్లో గ్రామస్తులు బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. ఇటీవల కురుస్తున్న అడపాదడపా వర్షాలకు గత రెండు వారాలుగా గ్రామంలోని వీధిలైట్లు వెలగక గ్రామం చీకట్లో ఉండిపోయింది. వీధులలో వెలుతురు లేక రాత్రి సమయంలో ఇంటి నుండి బయటకు రావాలంటే ప్రజలు భయంతో బింబెలెత్తుతున్నారు. పలుమార్లు విద్యుత్ సిబ్బందికి సమస్యను తెలిపినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలకు లైట్లు వెలిగేలా చర్యలు తీసుకొని గ్రామాన్ని వెలుగులతో నింపాలని ప్రజలు కోరుతున్నారు.

### మహానాడు వజ్రోత్సవ వేడుకలకు

# ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు

**రైల్వేకోడూరు మే 16 సూర్య న్యూస్:** కువైట్ ఎన్నారై ల ఆధ్వర్యంలో కువైట్లో కుదరవల్లి సుధాకర్ కువైట్ టీడీపీ ఆధ్వర్యంలో జరుగనున్న నందమూరి తారక రామారావు సినీ



వజ్రోత్సవ వేడుకలు అలాగే మినీ మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కువైట్ దేశానికి విచ్చేసిన మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎల్సీ టీడీ జనార్ధన్ , ప్రముఖ కథా నాయకులు నారా రోహిత్ కి తెలుగు అధికార ప్రతినిధి వంశీ ప్రముఖ తెలుగు సినీ గాయకులు సింహా గాయని సుజాత మినీ తదితర డిపి నాయకులకి సినీ నటులకి మహానాడు వజ్రోత్సవ కార్యక్రమలో పాల్గొనడానికి విచ్చేసిన సందర్భంగా ఎన్నారై టిడిపి ముఖ్య నాయకలు,కార్య కర్తలు,జనసేన ముఖ్య నాయకులు కార్య కర్తలు ప్రవాసాంధ్రులు స్వాగతం ఇవ్వడం జరిగిందని సుండుపల్లిమండలం ముడుంపాడు గ్రామం కందల వారిపల్లి కి చెందిన ఎన్నారై టీడీపీ నాయకులు కాంచన రెడ్డి శేఖర్ మీడియా ప్రకటనలో తెలిపారు.

### బాధ్యత కలిగిన ప్రతి యువకుడు

# రక్తదానం చేయాలి

**గుంతకల్లు మే 16 సూర్య న్యూస్ :** రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ప్రతీ ఒక్కరు జీవితంలో ఒక్క సారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలనేదే లెజెండ్ బ్లడ్




ఆర్గనైజేషన్ ముఖ్య ఉద్దేశం. మీరు ఇచ్చే రక్తం ఒకరికి దానం మరొకరికి ప్రాణదానం అనే నినాదంతో గుంతకల్లు పట్టణంలోని సాయి కృష్ణ హాస్పిటల్ నందు షకీరా భాను అనే పేషెంట్ కు ఓ నెగటివ్ రక్తం అవసరం కాగ మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు నందిని అనే డెలివరీ పేషెంట్ కు ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగ అలాగే లేఖనమాల అనే పేషెంట్ కు ఏ పాజిటివ్ రక్తం అవసరం కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ మరియు టిప్పు సుల్తాన్ కమిటీ ముఖ్య సభ్యుడు మహమ్మద్ గౌస్ ని సంప్రదించగా రక్తదాతలు కు సమాచారం ఇచ్చి అరుదైన రక్తం ఓ నెగిటివ్ షేక్ మహబూబ్ బాషా మరియు ఏ పాజిటివ్ మధు మరియు బి పాజిటివ్ తిరుమలేష్ వీరికి సమాచారం ఇవ్వగా వెంటనే వీళ్లు స్పందించి గవర్నమెంట్ బ్లడ్ బ్యాంకు కి వచ్చి రక్తదానం చేశారు. అలాగే గోపి బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ఈ ముగ్గురు రక్తదాతలకి మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున మా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

### ఉపాధి హామీ కూలీలకు...

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**కోనసీమ /ఆలమూరు మే 16 సూర్య న్యూస్:** మండలంలోని జొన్నాడ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.శుక్రవారం



గ్రామానికి చెందిన తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) జన్మదినోత్సవం సందర్భంగా ఆయన మిత్రుడు గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) తన సొంత నిధులతో సుమారు 80 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. అలాగే శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) జన్మదినోత్సవాలు సందర్భంగా వేసవికాలం చివర వరకు ఈ మజ్జిగ ప్యాకెట్లు కూలీలకు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేసవికాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ మజ్జిగ ప్యాకెట్లను కూలీలకు అందించడం జరిగిందని అన్నారు. ఈ మేరకు ఉపాధి హామీ కూలీలు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబీ)ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భావన శ్రీనివాస్, వీరి సందీప్, పట్టేం వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

### పుట్టగొడుగుల పెంపకంలో...

# అవగాహన సదస్సు







**మహానంది మే 16సూర్య న్యూస్:** వ్యవసాయ కళాశాలలో శుక్రవారం రోజున పుట్టగొడుగుల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డాక్టర్ డీన్ వి .జయలక్ష్మి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ క్రింద పుట్టగొడుగుల పెంపకం ఎస్సీ మహిళల పోషక ఆహార ఆర్థిక సాధికార అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బీఎస్సీ అగ్రికల్చర్ తృతీయ మరియు చివర సంవత్సరంలో ఎస్సీ విద్యార్థులకు పుట్టగొడుగుల పెంపకంలో చేపట్టవలసిన వివిధ ముఖ్యమైన అంశాలపై ప్రాక్టికల్ గా వివరించడం నేర్పించడం జరిగింది అన్నారు. అలాగే ముత్యపు చిప్ప, పుట్టగొడుగుల పెంపకం నిర్వహణ యాజమాన్యం అనే కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అలాగే విద్యార్థులకు ట్రైనింగ్ కిట్టు, బ్యాగు, పెన్ డ్రైవ్ లను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి, జయలక్ష్మి, ఓ ,ఎస్ ,ఏ డాక్టర్, ఎల్, విజయభాస్కర్, డాక్టర్ జి, ఫరీదా, డాక్టర్ ఎం, గురవిరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# టైర్ పేలి వ్యక్తికి గాయాలు

**కొవ్వూరు మే 16 సూర్య న్యూస్ :** కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న రోడ్ కం రైల్వే బ్రిడ్జి పై శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది ఈ సందర్భంగా డ్రైవర్ భీమరాజు మాట్లాడుతూ రాజమండ్రి నుంచి అన్నదేవరపేట గ్రామానికి వాటర్ బాటిల్స్ తీసుకుని వెళ్లే గ్రామంలో వ్యాను టైరు ఒక్కసారిగా పేలి డివైడర్ ను ఢీకొట్టింది ఈ ప్రమాదంలో భీమరాజు కి తల పగిలి తీవ్ర గాయాలయ్యాయని వెంటనే ప్రయాణికులు స్పందించి అంబులెన్స్ కి సమాచారం అందించారు ఈ సందర్భంగా పెను ప్రమాదం తప్పిందని అందరూ ఒక్కసారి గా ఊపిరి పీల్చుకున్నారు అని అన్నారు.

### సమస్యల పరిష్కారానికి...

# గ్రీవెన్స్ చక్కని మార్గం

**- టిడిపి యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్**


**ఆలూరు రూరల్ మే 16 సూర్య న్యూస్:** సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ చక్కని మార్గమని ఆలూరు టిడిపి ఇన్చార్జి తనయుడు యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఆలూరు లోనే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంతో ఇప్పటికే నియోజకవర్గంలోని ఎన్నో సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేసిందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ కె ఎస్ ఎస్ గ్రూపు తయారుచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జీలు వార్డు మెంబర్లు వివిధ హోదాలలో ఉన్న కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రేషన్ కార్డు పరిశీలించిన- ఎంపీడీవో మల్ రెడ్డి

**రైల్వే కోడూరు మే 16 సూర్య న్యూస్** ఓబులవారిపల్లి మండలంలోని పంచాయతీ గ్రామంలో ఓబులవారిపల్లి ఎంపీడీవో మల్ రెడ్డి తనిఖీ చేసి రేషన్ కార్డు దరఖాస్తులను పరిశీలించి మరియు జీ ఎస్ డబ్ల్యూ ఎస్ సర్వేలను గురించి సచివాలయ సిబ్బందితో రివ్యూ చేయడం జరిగినది హౌసింగ్ జియో టాక్ మరియు ఆధార్ సీడింగ్ ఫర్ వాహన డేటా చిల్డ్రన్స్ వితౌట్ ఆధార్ గురించి రివ్యూ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నా రెడ్డి మల్ రెడ్డి పంచాయతీ సెక్రటరీ భారతి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### మండల టిడిపి కన్వీనర్ రేసులో

# ఎస్.ఎర్రిస్వామి

**హొలగుంద మే16 సూర్య న్యూస్:** మండలంలోని టిడిపి కన్వీనర్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ యువనాయకులు వాల్మీకి ముద్దుబిడ్డ ఎస్.ఎర్రి స్వామిని బలపరచాలని మండలంలోని పలువురు టిడిపి నాయకులు అన్నారు.ఈ సంద ర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ఎర్రి స్వామి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో బీసీ నాయకునిగా ఉంటూ ఎన్నో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టార న్నారు. అంతేకాకుండా 2004 ,2006 సంవత్సరంలో అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎంపీటీసీ ఎన్నికల్లో తన తల్లిని అతిథిగా మెజారిటీతో టిడిపి పార్టీ నుండి ఘనత కూడా ఎర్రి స్వామిదని కొనియాడారు. పార్టీ కార్యక్రమాలలో ముందుండి చురుకుగా పోరాడుతూ ప్రజా సమస్యల కోసం కూడా పోరాడి కార్యకర్తలకు డిమాను అందించే వ్యక్తిని కొనియాడారు. కావున పార్టీ పెద్దలు , నాయకులు ఎర్రిస్వామిని టిడిపి మండల కన్వీనర్ గా ఎంపిక చేసి పార్టీ అభివృద్ధికి మరియు యువతకు తోడ్పాటు అందించాలని వారు సూచించారు.



### గుండెపోటుతో ఉపాధి కూలీ

# హఠాత్ మరణం

**ఉపాధి కూలీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీడీవో వెంకట రామన్**

**కోనసీమ/ఆత్రేయపురం మే 16 సూర్య న్యూస్:** గుండెపోటుతో మరణించిన ఉపాధి హామీ కూలిని మండల ఎంపీడీవో శుక్రవారం పరామర్శించారు. ఆత్రేయపురం మండలంలో



రాజవరం గ్రామంలో ఉపాధి హామీ పదము నందు కాలువ పనులు చేస్తుండుగా హఠాత్తుగా, దురదృష్టవశాత్తు, గుండెపోటుతో మరణించిన ఉపాధి శ్రామికులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్ళి ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ స్వయంగా పరామర్శించారు.శ్రామికునికి ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్దిని అందేలా చర్యలు తీసుకొంటానని ఎంపీడీవో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి హామీ ఇచ్చారు.

### పంచాయితీ నిధులతో షాపులు నిర్మించి....

# ఆదాయం పెంచండి -మేధావుల అభిప్రాయం

**రైల్వే కోడూరు మే 16 సూర్య న్యూస్:** నియోజకవర్గం పరిధిలోని ఓబులవారిపల్లి మండల కేంద్రంలో మర్రిచెట్టు వద్ద నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు కొంత ప్రభుత్వ స్థలం ఉండేది అయితే కొందరుచుడు వ్యాపారులు చిన్నచిన్న దుకాణాలు పెట్టుకుని అలాగే పెద్ద బిల్డింగులు కట్టుకొని నివాసాలు ఏర్పరచుకొని జీవనం సాగిస్తున్నారు అయితే ఇటీవల కాలంలో కొందరు వ్యాపారాలకు ఎక్కడా స్థలాలు లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి ముందు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం లో కొందరు దుకాణాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు సాగిస్తుండేవారు అయితే కొందరు బంకులు పెట్టుకుని మరికొందరు తోపుడు పనులు పెట్టుకొని వ్యాపారం చేసుకున్నప్పటికీ వీరి మధ్య సఖ్యత కుదరక కొంతమంది స్వార్థపరులు భూమి మరింత కావాలంటూ స్థలాలు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ ఒక మహిళకు తోపుడు బండి పెట్టుకుంటూ ఉండేందుకు స్థలం ఉంది ఆ స్థలంలో బంకు ఏర్పాటు చేసుకుంటే మిగతా వారి ఇబ్బంది ఉంటుందని వీరి మధ్య గొడవ చిలికి చిలికి వాన గాలివానలాగా మారి పోలీస్ స్టేషన్ మెట్లకి ఎస్సై మహేష్ దృష్టికి ఈ సమస్య వెళ్ళింది



ఆయన సమస్యను నాకు న్యాయం చేయాలంటూ ఓ మహిళ ఎస్సైకి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది కానీ ఇరువురు కానిస్టేబుల్ వచ్చి గొడవలు సద్దుమణిగేల సద్ది చెప్పారని సమాచారం కొట్లాటలు ఎందుకు అంటూ గ్రామ పెద్దలు హితుబోధ చేస్తున్నప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని ఆరోపణలు ఉన్నాయి ఎంపీడీవో సమస్యను పరిష్కరించాలి గ్రామపంచాయతీకి సంబంధించిన ఈ భూములకు అన్ని ఖాళీ చేయించి రూములు ఏర్పాటు చేసి పంచాయతీ నిధులతో అన్ని విధాల వ్యాపారస్ సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా రూములు పెట్టి చూపిస్తే కబ్జా కోరంలోకి ప్రభుత్వ స్థలాలు వెళ్లకుండా ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేలా ఉంటాయని అటు పంచాయతీ పెద్దలు ఇటు అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది ఏది ఏమైనా పంచాయతీ నిధులు ద్వారా రూములు ఏర్పాటు చేసి ప్రజలకు రూములో అద్దెకి ఇవ్వాలని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు వచ్చే బాడుగుల ద్వారా పంచాయతీ అభివృద్ధి మౌలిక సదుపాయాలకు ఖర్చులకు ఉపయోగప డుతుందని వాదన ఉందని పలువురు అంటున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కురువ సామాజిక వర్గ టిడిపి నాయకుడికి
## మండల కన్వీనర్ పదవిని కేటాయించాలి

**హొలగుంద 16 సూర్య న్యూస్:** కురువ సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకుడికి మండల కన్వీనర్ పదవిని కేటాయించాలని మాదాసి మాదారి కురువ తెదేపా యువ నాయకుడు గాదిలింగ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటిదాకా హొళగుంద మండలంలో కురువ సామాజిక వర్గానికి ఎలాంటి పార్టీ పదవులు స్థానికంగా దక్కలేదని అన్నారు. స్థానికంగా కురువ సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకులు మండలంలో అధికంగా ఉన్నారని, ప్రస్తుతం టిడిపి మండల కన్వీనర్ పదవిని కురువలకు కేటాయిస్తే పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారవుతారని, దీన్ని పరిగణలోకి తీసుకొని మండల కన్వీనర్ గా కురువలను కేటాయించి పార్టీ పటిష్టతకు పట్టం కట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని నాయకులు ప్రజాప్రతినిధులు సైతం ఈ విషయాన్ని గమనించి కురువ సామాజిక వర్గానికి రాజకీయంగా ఎదిగేందుకు ఒక అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

### మున్సిపల్ పార్కు వద్ద
## తప్పని ట్రాఫిక్ కష్టాలు

**పట్టించుకోని ట్రాఫిక్ మరియు మున్సిపల్ అధికారులు**

**అన్నమయ్య బ్యూరో మే 16 సూర్య న్యూస్** జిల్లా రాయచోటి లోని మున్సిపల్ డైట్ పార్క్ వద్ద ట్రాఫిక్ సమస్యతో ఇక్కట్లు తప్పడం లేదని పార్కుకు వచ్చే ప్రజలు ఆవేదనకు



గురవుతున్నారు. పార్కుకు ద్విచక్ర వాహనంలో వచ్చినప్పుడు ఆవాహనాలు పెట్టుకునేందుకు కూడా పార్కింగ్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు అంతే కాకుండా సాయంత్రం వేళలో ఒకసారిగా రాకపోకలు ఆత్మకు వచ్చే ప్రజలు ఎక్కువగా జనసంద్రం కావడంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సిబ్బంది కనుమరుగు అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు అంతేకాకుండా తోపుడు బండు కూడా పర్మనెంట్గా రోడ్డుపైన పెట్టడంతో పార్టీలకు వచ్చేవాళ్ళు బైకులు ఎక్కడ పెట్టుకోవాలంటూ వాపోతున్నారు. కావడంతో పార్కు వచ్చే జనసంఖ్య రోజురోజుకు పెరగడం వలన వాహనాలు పెట్టుకునేందుకు పార్కింగ్ చూపించాలంటూ చెబుతున్నారు. ఏది ఏమైనా సాయంత్రం ఏడు నుంచి ఎనిమిది వరకు ట్రాఫిక్ సమస్య కూడా ఉంటుందని పలువురు చెబుతున్నారు.

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పుట్టినరోజున
## అగాపే ఆశ్రమంలో అన్నదానం





**యాడికి మే 16 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు శుభ సందర్భంగా యాడికి మండల కేంద్రంలో, జెసి ఫ్యామిలీ వీరాభిమాని గండికోట లక్ష్మణ్ ఆధ్వర్యంలో, అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు వృద్ధులతో కలసి కేక్ కటింగ్ చేశారు. అంతేకాకుండా వృద్ధులతో జేసి అస్మిత్ రెడ్డి కి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ మిత్ర బృందం పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై అగాపే ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఏపీ రెసిడెన్షియల్ నాలుగో తరగతి ఫలితాల్లో
## విజన్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ

**యాడికి మే 16 సూర్య న్యూస్ :** ఏపీ రెసిడెన్షియల్ నాలుగో తరగతి ఫలితాలలో విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కి చెందిన 4వ తరగతి విద్యార్థులు అత్యున్నత ర్యాంకులు సాధించడం జరిగింది. పి హరిణి 92 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 107 ర్యాంకు, డి. సిరిణ్ తాజ్ 89 మార్కులతో 286 ర్యాంకు, ఎస్. ఇషాన రెడ్డి 89 మార్కులతో 297 ర్యాంకు, వి యోగేష్ లకి 86 మార్కులతో 493 ర్యాంకు సి తేజ ప్రతాప్ 82 మార్కులతో 832 వి.తేజస్విని 81 మార్కులతో 974 ర్యాంకు 80 మార్కులతో వై జోవిక 1080 ర్యాంకు ఐ. భార్గవి 79 మార్కులతో 1101 ర్యాంకు సాధించడం జరిగింది.

### ఉపాధి కూలీల సమస్యలను
## పరిష్కరించాలి

**కొత్తచెరువు రూరల్:** మహాత్మా గాంధి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తూ న్నా కార్మికుల సమస్యలనువెంటనే పరిష్కరించాలని వేవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న తెలిపారు. శక్రవారం. కొత్త చెరువు మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో ఉపాధి కూలీలు పని చేస్తున్న ప్రదేశంలో పర్యటించి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు అనేక సమస్యలను సంఘం నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు వాటిలో ప్రధానంగా పని భారం ఎక్కువగా వుంటుందని,దినసరి వేతనం ఎంత వస్తుందో తెలియదని, స్లిప్పులు ఇవ్వడం లేదని. ఆరు వారాల నుండి వేతనాలు బకాయి ఉన్నాయని. తద్వారా కూలీలు ఉపాధి హామీ పనికి రావాలంటే ఆలోచన చేసే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పనిముట్లు , వేసవి అలవెన్స్ , రవాణా చార్జీలు ఇవ్వడం లేదని ఫారం పాండ్స్ పనులు తప్ప వేరే పనులు లేవని బలవంతంగా కూలీలతో పని చేయిస్తున్నారని. శ్రమ శక్తి సంఘాలు ఏర్పాటు చేసి మేట్ల నియామకం ఇంత వరకు జరపలేదని తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ కూలీలు ఐక్యంగా , చైతన్యంతో ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్ని సమస్యల పరిష్కారం కోసం సోమవారం బండ్లపల్లి గ్రామ సచివాలయం వద్ద జరిగే ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాని జయప్రదం చేయడంతో పాటు సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

# వార్షిక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 16 సూర్య న్యూస్:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా అన్ని శాఖల వార్షిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభివృద్ధి 2025-26 కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఓ వేణుగోపాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించాలని అన్ని శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా వ్యవసాయానికి సంబంధించి 50 ఎకరాల్లో సాగవుతున్న ప్రకృతి వ్యవసాయానికి అదనంగా మరో 25 ఎకరాలకు పెంచే ప్రణాళికలు ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయాన్ని చేపట్టేందుకు ఇదివరకే 40 డ్రోన్స్ వినియోగించారని మరో 40 డ్రోన్ల వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. హార్టికల్చర్ కు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ లో భాగంగా కాపుకు వచ్చిన పండ్లకు కవర్స్ వేసే ప్రక్రియ చేపడితే అధిక దిగుబడి వస్తోందని ఆ దిశలో ప్రణాళికలు రూపొందించాలని ఉద్యాన శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్, కలెక్షన్ సెంటర్ల వివరాలను నివేదికలో చేర్చాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి జిల్లాలో






77 వేల మంది దగ్గరే పశు సంపద ఉందని.. వీటిని లక్ష వరకు పెంచేలా చర్యలు తీసుకోవడంతో పాటు పాల ఉత్పత్తిని పెద్ద ఎత్తున పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి 63వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు సీడ్ ఉత్పత్తిని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మైనింగ్ కు సంబంధించి ఉపయోగంలో లేని మైనింగ్ పరిశ్రమలను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి ఎంఎస్ఎంఈ పార్క్ లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి పిఎం సూర్య ఘర్ ద్వారా కనెక్షన్లు అందజేసి లబ్ధిదారులను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం కుసుమ్ కు సంబంధించి 500 ఎకరాల భూసేకరణ పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఏపి టూరిజం స్టార్ హొటల్ కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని వాటి నిర్మాణానికి సాధ్య సాధ్యాలపై పరిశీలించి తదుపరి చర్యలు గైకొనాలని టూరిజం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే రవాణా, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే, హౌసింగ్, టిడ్కో, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి కల్పన, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, డిఆర్డిఎ, మెప్మా, డ్వామా, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, సివిల్ సప్లైస్, విద్యా, వైద్య మరియు ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, ఆర్టీసీ, ఫుడ్ సేఫ్టీ, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖల కార్యాచరణ ప్రణాళికలను కలెక్టర్ పరిశీలిస్తూ చేర్చాల్సిన అంశాలపై సంబంధిత అధికారులను ఆదేశించారు.

### అమ్మవారిని దర్శించుకున్న....
## మంత్రి మండపల్లి రాం ప్రసాద్ రెడ్డి






**చౌడెపల్లి మే 16 సూర్య న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించిన తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పుంగనూరు ఇన్‌చార్జి చల్లా బాబు తోకలిసి బోయకొండ గంగమ్మ దర్శనం చేసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, చౌడేపల్లి మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఆకతాయిలకు వినూతన శిక్ష

**కోనసీమ /ఆలమూరు మే 16 సూర్య న్యూస్:** మండపేట పట్టణంలో గురువారం రాత్రి మద్యం సేవించి న్యూసెన్స్ చేస్తున్న పదిమంది ముద్దాయిలను ఎస్సై అరెస్టు చేసి శు



క్రవారం ఆలమూరు సివిల్ కోర్టులో ప్రవేశపెట్టారు. వారం దరికీ జడ్జి ఐ ప్రవీణ్ కుమార్ రూ.100 జరిమానాతో పాటు వారితో పరిసరాలను శుభ్రం చేయించాలని శిక్షను విధించారు. దానితో పోలీస్ సిబ్బంది సమక్షంలో స్థానిక ట్రెజరీ కార్యాలయాన్ని వారితో అధికారులు శుభ్రం చేయించారు.

## భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే అధికారం

**:ఎన్ఎస్‌యుఐ యూత్ విద్యార్థి సంఘం**

**హిందూపురం మే 16సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొంత మంది విద్యార్థి సంఘం నాయకులు హిందూపురం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యం. ఇ. కిఫాయతుల్లాను యువ విద్యార్థి సంఘం నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ రాబోవు కాలం అంతా కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం హిందూపురం నియోజక వర్గానికి యువ చైతన్య వంతులు హిందూపురం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యం. ఇ కిఫాయతుల్లాని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీకి యన్ యస్ యు వింగ్ లో చేరాడానికి విముఖత వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఇదే సుభ సందర్భంలో యం ఇ.కిఫాయతుల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యువ చైతన్యము రావడం స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్ ఇనాయతుల్లా ఆద్వర్యంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిలదృష్టికి ఇదే విషయం తీసుకొని వెళ్తామని ఆమె ద్వారా యన్ యస్ యు పదవులు అప్రూవెల్ చేయించి పదవులు కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

### దోమతెరలు వాడండి డెంగ్యూ వ్యాధిని
## నివారించుకోండి -డాక్టర్ న్యూటన్

**హొలగుంద మే 16 సూర్య న్యూస్:** దోమతెరలు వాడి డెంగ్యూ వ్యాధిన పడకుండా నివారించుకోవాలని డాక్టర్ న్యూటన్ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది చేత ర్యాలీని నిర్వహించి ప్రజలకు డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా వైద్య బృందం సభ్యులు మాట్లాడుతూ నీటి తొట్టెలపై మూత వేసి దోమల



పెరుగుదలను అణచి వేయవచ్చునని, ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి ఆరోగ్య జాగ్రత్తలను తెలుసుకోవాలన్నారు. దోమల నియంత్రణ మనందరి బాధ్యత అంటూ దోమల వ్యాప్తిని అరికట్టాలంటే దోమతెరలు వాడాలని రూముల ద్వారా వచ్చే వ్యాధులనుండి రక్షణ పొందాలని సూచించారు. అంతేకాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వివిధ వ్యాధుల ను వ్యాప్తి చేసే దోమలను నివారించు కోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సిహెచ్ఓ చంద్రశేఖర్, ఏఎన్ఎంలు మంగమ్మ, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### సాగునీటి సమస్యలు పరిష్కార మార్గాలు అంశంపై
# అవగాహన సదస్సు

**హిందూపురం మే 16సూర్య న్యూస్:** స్థానిక పట్టణం లో పెన్షనర్స్ భవన్ లో సాగునీటి సమస్యలు - పరిష్కార మార్గాలు" అనే అంశంపై సదస్సునిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో రైతు సంఘం నాయకులు దనాపురం వెంకట్రామిరెడ్డి, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశంలోని ఉమ్మడి అనంతపురం జిల్లా తీవ్ర కరువు ప్రాంతమని, వర్షపాతం లో దేశంలోనే రెండవ ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లా కరువులు వలసలు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మొదటి స్థానంలో ఉన్నదని, ఉమ్మడి జిల్లాలో 33 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమి ఉండగా కేవలం 36 టీఎంసీలు మాత్రమే (3 శాతం) నదీ జలాలు అందుతున్నాయని, కోస్తాప్రాంతరంలో 60 నుంచి 70 శాతం నదీ జలాలు అందుతున్నాయని, ఉమ్మడి జిల్లాలో 413 టీఎంసీల నీరు అవసరం ఉండగా, నీటి లభ్యత కేవలం 68 టీఎంసీలు మాత్రమే ఉన్నదని, ఇంకా 345 టీఎంసీలు నీటి లోటు ఉన్నదని, ఇలాంటి పరిస్థితుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు ఒక్కటే శరణ్యమని, ఈ ప్రాజెక్టు 36 సంవత్సరాలు గడిచిన నేటికీ పూర్తి కాలేదని, హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఆశించిన ప్రయోజనం నెరవేరలేదని, ఈ పరిస్థితుల్లో మాల్యాలనుంచి జీడిపల్లి వరకు కాలువ వెడల్పు చేయుటకు, జీడిపల్లి నుంచి క్రిందకు వెడల్పు చేయకుండా




లైనింగ్ కు పనులు ప్రారంభించింది. ఈ విధానం వల్ల హంద్రీనీవా ప్రాజెక్టు నిర్దేశించిన ప్రయోజనాలను నెరవేర్చజాలదు. కావున%+శీ, 404-405 +శీ%, లను రద్దుచేసి ప్రారంభించిన పనులను వెంటనే నిలిపివేయాలని, మాల్యాలనుంచి జీడిపల్లి వరకు మెయిన్ కాలువ సామర్థ్యాన్ని 10,000 క్యూసెక్కులకు జీడిపల్లి నుంచి క్రిందకు ఆరువేల క్యూసెక్కులకు మడకశిర బ్రాంచ్ కెనాల్ 1500 క్యూసెక్కులకు కాలువలు వెడల్పు చేయాలని , హంద్రీనీవా ప్రాజెక్టు నిర్దేశించిన విధంగా రాయలసీమలో ఆరు లక్షల ఎకరాలకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూడు లక్షల 3,45,000 ఎకరాలకు పిల్ల కాలువలు ద్వారా కొత్త ఆయకట్టుకు నీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 వేల కోట్ల రూపాయలు ప్రత్యేక బడ్జెట్ విడుదల చేసి రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని, రాయలసీమ అభివృద్ధి మండల ఏర్పాటు చేసి రాయలసీమ అభివృద్ధికి కృషి చేయాలని, మృత నదిగా మారబోతున్న పెన్నా నదిని బ్రతికించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసే విధంగా ఎన్డీఏ చంద్రబాబు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు .ఈ సందర్భంగా కృష్ణానదిపై సిద్ధేశ్వరం వద్ద అలుగు నిర్మించాలని ఈనెల 31వ తేదీన కృష్ణానది సంగమేశ్వరం వద్ద జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి నాయకులు పరిగి నవీన్, జమీల్, ఆదినారాయణ, అమానుల్లా, జయరాం రెడ్డి సోమందేపల్లి హనుమంత రెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు రాజశేఖర్ రెడ్డి, లెక్చరర్ గంగిరెడ్డి, తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం నాయకులు రవికుమార్, పిడిఎస్యు నాయకులు బాబావలి, ఏఐటీయూసీ నాయకులు వినోద్, చలివెందుల లక్ష్మారెడ్డి, తిప్పే స్వామి,నవీన్ చైతన్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### హంద్రీనీవా సుజల స్రవంతి' పూర్తికి సీఎం చంద్రబాబు

# ప్రత్యేక చర్యలు చేపడుతున్నాడు

**ఫేజ్ - 1, 2 కింద 554 కి.మీ మేర కాలువ పనులకు రూ.3,873 కోట్లు కేటాయింపు**

**కాలువ వెడల్పుతో 3,850 క్యూసెక్కులకు పెరగనున్న నీటి సామర్థ్యం**

**5 నెలల కాలంలో లక్ష్యం మేర పనులు..వచ్చే నెలకల్లా మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం**

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు**

**మలక వేముల :** రాయలసీమ జీవనాడి హంద్రీనీవా సుజల స్రవంతి నిర్మాణం పనులు వేగవంతం చేసి... త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్ర





బాబు నాయుడు పట్టుదలగా ఉన్నారు అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు నిర్మలా రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలో పర్యటనలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని మలక వేమల హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమీక్ష సమావేశంలో మంత్రి వ ం ు ్య ల ు మాట్లాడుతూహంద్రీనీవా ప్రాజెక్టులో ఫేజ్ – 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు మొత్తం రూ.3,873 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఫేజ్–1 కింద రూ.696 కోట్లతోనూ, ఫేజ్–2 కింద రూ.1,256 కోట్లతో HNSS ప్రధాన కాలువ (Km 216 - Km 400), పుంగనూరు బ్రాంచ్ కాలువ (Km 0.00 - Km 75) పనులు చేపట్టారు. పుంగనూరు బ్రాంచ్ కాలువ (Km 75 - Km 207) పనులను రూ.480 కోట్లతో ఈ ఏడాది జనవరిలో ప్రారంభించారు.ప్రాజెక్టు పూర్తయితే Phase-I కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. Phase-II కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో 6,02,500 ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. మొత్తం 81 మండలాల్లో 33 లక్షల మందికి త్రాగు నీటి సరఫరాకు అవకాశం లభిస్తుంది. పేర్కొన్నారు.హంద్రీనీవా పనుల్లో నాణ్యత విషయం లో రాజీపడకూడదు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ ఇంజనీర్లు సీఈ నాగరాజు, ఈ స్వరూప్ కుమార్, మురళి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు ఇతర ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు, సవరణ, క్లైయిమ్‌ల స్థితిని తెలుసుకునే అవకాశం భారత ఎన్నికల కమిషన్

# అవకాశం కల్పించింది

**డి. ఆర్. ఓ. విజయసారధి**

**పుట్టపర్తి :** ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు, సవరణ, ఇతర క్లైయిములకు సంబంధించిన అంశాలపై చేసిన ధరఖాస్తుల స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొనే





అవకాశాన్ని భారత ఎన్నికల కమిషన్ కల్పించిందని డిఆర్ఓ విజయ సారథి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18–19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని కోరారు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, ఓటర్ల రేషనలైజేషన్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు. దీనికోసం ముందుగానే ఆయా పార్టీలు తమ ఏజెంట్ల ద్వారా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, వివరాలను సేకరించి సన్నద్ధంగా ఉంటే ప్రక్రియను సులువుగా పూర్తి చేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలోకలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్ , టిడిపి పార్టీ ప్రతినిధులు ఎస్. ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ తరపున కే లక్ష్మీనారాయణ, కే సాయి కృష్ణ, జనసేన పార్టీ ప్రతినిధి అబ్దుల్ ఖాదర్, బి శ్రీనివాసులు ,బిజెపి పార్టీ ప్రతినిధి టి భరత్ కుమార్, సిపిఎం పార్టీ ప్రతినిధి గంగదరి, బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఏ సుబ్బరాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. రవి నాయక్, ఎన్ కళ్యాణి కుమార్,ఇతర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం ప్రాంతానికి మరిన్ని రైలు సర్వీసులు

# అందుబాటులోకి తీసుకురావాలి

**కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్నని కోరిన**

**అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ**

**అనంతపురం:** కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ శుక్రవారం అనంతపురం రైల్వే స్టేషన్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైల్వే మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రయాణికుల సౌకర్యాల అభివృద్ధి వంటి అంశాలపై మంత్రి గారితో వివరంగా చర్చించారు. అనంతపురం ప్రాంతానికి మరిన్ని రైలు సర్వీసులు అందుబాటులోకి రావడం, రైల్వే మౌలిక సదుపాయాల ఆధునికీకరణ వంటి అంశాల్లో కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే అభివృద్ధిపై జరిగిన లోతైన చర్చలో, అనంతపురం %–% బెంగళూరు రైల్వే సర్వీసుకు భారత రైల్వే శాఖ ఆమోదం లభించడంలో ముఖ్యపాత్ర పోషించిన కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న గారికి అనంతపురం ప్రజల తరఫున ఎంపీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా, ఢిల్లీకి వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురంలో హాల్ట్ కల్పించాలని, అలాగే ధర్మవరం – మచిలీపట్నం రైలుకు రాయచెరువు స్టేషన్లో నిలుపుదల కల్పించాలని మంత్రిని ఎంపీ కోరారు. కేంద్ర మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ డిఆర్ఎం, రైల్వే కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి లో తిరంగా యాత్రను విజయవంతం చేద్దాం

**దేశం కోసం సైన్యం - సైన్యం కోసం మనం...ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు**

**రాజమహేంద్రవరం (సిటీ) మే16సూర్య న్యూస్:** పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతిచర్యగా "ఆపరేషన్ సింధూర్" చేపట్టి ప్రపంచానికి మన సైనిక శక్తి సామర్థ్యాన్ని తెలియ చేశామని రాజమహేంద్ర వరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ నేపధ్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు నగరంలో తిరంగ యాత్ర దేశ భక్తుల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటన లో తెలియచేశారు. ఆపరేషన్ సింధూర్ దేశ ప్రజలందరికీ గర్వకాణమైన విజయమని, దేశ భద్రతను కాపాడేందుకు త్రివిధ దళాల సంకల్పాన్ని ఈ ఆపరేషన్ పునరుద్ఘాటించిందన్నారు. ఈ అఖండ విజయానికి మనమంతా సాయుధ దళాలకు సమిష్టిగా కృతజ్ఞతాభినం దనలు తెలియచేయాల్సిన అవసరం





ఉందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో అఖండ విజయం సాధించిన నేపథ్యంలో దేశ సాయుధ దళాల శౌర్యం, ధైర్యం, త్యాగాలను గౌరవించడానికి తిరంగ యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు.. ఈ తిరంగ యాత్ర శనివారం సాయంత్రం 4.00 గంటలకు పుష్కరాల రేవు నుంచి కోటగుమ్మం మెయిన్ రోడ్డు మీదుగా కోటిపల్లి బస్టాండ్ వరకు సాగుతుందని చెప్పారు. రాజకీయ పార్టీల జెండాలు లేకుండా సుమారు 5 వేల జాతీయ పతాకాలతో ఈ ర్యాలీ నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. మన సైనికులకు, దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మద్దతు గా తిరంగా యాత్ర నిర్వహించి భారత్ సైన్యంతో మేము ఉన్నామనే సంకేతం ఇచ్చేందుకే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశమంతా మీ వెంటే ఉంది అంటూ మన త్రివిధ దళాల కు మద్దతుగా.. మన జాతీయ జెండాను చేతబూని చేసే ఈ ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.

### గోదావరిలో మునిగి ఉండ్రాజువరం...

# యువకుడు జానీ గల్లంతు

**ఆత్రేయపురం మే16 సూర్య న్యూస్ :** ప్రమాదవశాత్తు గోదావరిలో యువకుడు గల్లంతయ్యి మునిగిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాళ్లపాకల జానీ, 20 సం. ఎస్సీ కులస్తుడు ఉండ్రాజవరం తణుకు మండలం ఈ యువకుడు శుక్రవారం గోదావరి ఏటి కొట్టు ఆత్రేయపురం వాడపల్లి మధ్య ఉన్న బుల్లి పేట రేవులో కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు పాలు జారీ గోదావరిలో మునిగిపోయాడు అతని కోసం పడవలతో ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు సమాచారం స్థానిక ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము వివరాలు తెలుసుకుని మృతుడి బంధువులు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### మహిళా శక్తి నిర్మాణంలో...

# ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సేవికా సమితి

**రాజమహేంద్రవరం (సిటీ )మే16సూర్య న్యూస్:** హిందూ ధర్మ రక్షణ కోసం ప్రధానం గా నిలిచిన వారు మహిళలే అనేది మన చరిత్ర చెప్పిన సత్యం. అందుకే మహిళా శక్తి





నిర్మాణం లో ఆర్ ఎస్ ఎస్ విభాగమైన రాష్ట్ర సేవికా సమితి గత 90 సంవత్సరాలు గా దేశం లోని మహిళలను సమీకరించి, ప్రతి సంవత్సరం వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతూ ఉంటుంది. దానిలో భాగం గా దివాన్ చెరువు లోని శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల ఆవాసం లో సుమారు గత 15 రోజులుగా యువతులకు, మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. దానిలో భాగం గా రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ రౌండ్ పార్క్ వద్దనుండి "రాష్ట్ర సేవికా సమితి" ఆధ్వర్యంలో శుక్రవారం ది.16. సాయంత్రం నిర్వహించిన పధసంచలనం (రూట్ మార్చ్) జరిగింది. స్త్రీ శక్తి కుటుంబానికి , దేశానికి స్ఫూర్తిదాయక శక్తి అని, స్త్రీ శక్తి మేల్కొంటే సమాజం పురోగతి చెందుతుంది అనే ఉద్దేశం తో, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణ ధ్యేయంగా, శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు రాష్ట్ర సేవికా సమితి ప్రాంత సహ కార్యవాహిక శ్రీమతి ఉజ్వల తెలిపారు. మహిళల్లో అంతర్గత శక్తిని వెలికి తీసేందుకు, వారిని ఉత్తేజపరిచేం దుకు ఈ రూట్ మార్చ్ దోహదపడుతుందన్నారు. ఈ పధ సంచలనం ప్రకాశం నగర్ రౌండ్ పార్క్ వద్ద మొదలై స్థానిక వై జంక్షన్ లోని అబ్దుల్ కలాం విగ్రహం మీదుగా జాంపేట గాంధీ బొమ్మ నుండి తిరిగి ప్రకాష్ నగర్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో రాష్టసేవికా సమితి అఖిలభారత ప్రముఖ సంచాలిక మాననీయ శాంతక్క , ఆంధ్ర ప్రాంత కార్యవాహిక శ్రీమతి వేంకటభాను,సమితి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఏసీబీ దాడులు

**పట్టుబడిన ఏడిఈ రవికాంత చౌదరి..బిల్ ఆపరేటర్ ప్రతాప్**

**పట్టుబడిన వారిని విచారిస్తున్న ఏసీబీ అధికారులు**



**రుద్రవరం మే 16 సూర్య న్యూస్:** మండల పరిధి లోని చిన్న కంబలూరు మెట్ట దగ్గర వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బిల్లు ఆపరేటర్ ప్రతాప్ పట్టుపడ్డారు. ఏసీబీ డిఎస్పి సోమన్న తెలిపిన వివరాల మేరకు చిన్న కంబలూరు గ్రామానికి చెందిన రామ కృష్ణాచారి, లింగమూర్తి అనే రైతులు గత సంవత్సర క్రితం తమకున్న 2,50 ఎకరాల భూమిలో విద్యుత్తు స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



చేసుకోవడానికి విద్యుత్తు ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆ దరఖాస్తును పరిశీలించిన అధికారులు సంబంధిత రైతులకు ట్రాన్స్ఫార్మర్, నాలుగు విద్యుత్తు స్తంభాల మంజూరు కోసం దరఖాస్తులను పరిశీలించి రైతులకు మంజూరు చేయాలని ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. దీంతో రైతులు ఏడిఈ రవికాంత చౌదరిని కలిసి తమకు తొందరగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ స్తంభాల ఏర్పాటుకు మంజూరు చేయాలని కోరారు అన్నారు. దీంతో ఆయన మంజూరు చేయాలంటే రూ 50 వేలు ఇవ్వాలని రైతులను డిమాండ్ చేశారన్నారు. దీంతో రైతులు అంతా ఇవ్వలేమని రూ20 వేలు ఇస్తామని చెప్పడంతో ఆయన ఒప్పుకోలేదని చివరకు రూ30 వేలు ఇస్తేనే ట్రాన్స్ఫార్మర్ స్తంభాలు ఇస్తామని చెప్పడంతో రైతులు ఎడిఈ దగ్గర ఒప్పందం కుదుర్చుకొని కర్నూల్ లోని అవినీతి నిరోధక శాఖ కార్యాలయంలో అధికారుల కు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో వారికి రూ 30 వేల రూపాయలు రంగు పూసిన నోట్లను ఇవ్వడం జరిగిందన్నారు. వీటిని తీసుకొని రైతులు ఏడిఈ రవికాంత చౌదరికి ఇవ్వాలని ఫోన్ చేయగా ఆయన చిన్న కంబ లూరు గ్రామంలో పనిచేస్తున్న బిల్ ఆపరేటర్ ప్రతాప్ కు 30, వేలు ఇవ్వాలని చెప్పడంతో అతనికి ఈ మొత్తాన్ని ఇచ్చారన్నారు. వెంటనే దాడి చేసి అతన్ని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టామన్నారు. అలాగే ఏడీ ఈ రవికాంత చౌదరిని కూడా అదుపు లోకి తీసుకొని విచారణ చేపట్టామన్నారు. ఇరువుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పి సోమన్న తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ,సీఐ కృష్ణయ్య సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా దేవిచౌక్ శ్రీ కనకదుర్గ అమ్మవారికి

# మామిడి పళ్ళు అలంకరణ

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి /గోకవరం మే16సూర్య న్యూస్:** వైశాఖమాసం సందర్భంగా భక్తులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 1,116 (ఒక వెయ్యి నూట పదహారు) మామిడి పండ్లతో గోకవరం దేవిచౌక్ శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణ, పూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. అలంకరణ చేసి నివేదనచేసిన మామిడి పండ్లను అమ్మవారి ప్రసాదంగా భక్తులకు కంబాల శ్రీనివాసరావు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా, ప్రతి ఏటా అమ్మవారికి మామిడి పండ్లు అలంకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో నిరంతరం ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానన్నారు. పేద ప్రజలకు సొంత డబ్బులు ఖర్చుచేసి





పలు రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానన్నారు . ఈ కార్యక్రమంలో గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, బత్తిన వీరాంజనేయులు, పచ్చారి నరసింహమూర్తి, పసల గణేష్, చింతల కన్నారావు, పలకశెట్టి శ్రీను, నాగ రమేష్, వీరాంజలి, రామసేన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.